

(PRGI NO: APTEL / 2023 / 88653)

# పబ్లిక్ వ్యూ

తెలుగు దిన పత్రిక PUBLIC VIEW TELUGU DAILY

సంపుటి : 1 సంచిక : 312 పేజీలు :8 సంపాదకులు : చిరికి లోకేశ్వరరావు ప్రచురణ : అనకాపల్లి బుధవారం 16 జూలై 2025 వెల : 5/-రూ॥

VOLUME :1 ISSUE :312 PAGES :8 EDITOR : CHIRIKI LOKESWARA RAO PUBLISHED FROM :ANAKAPALLI WED 16 JULY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Kakinada,Eluru,Vijayawada,Guntur, Ongole, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## మిథున్ రెడ్డికి హైకోర్టులో షాక్

- ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో మిథున్ రెడ్డికి ఎదురుదెబ్బ
- ముందస్తు బెయిల్ పిటిషన్ ను కొట్టివేసిన హైకోర్టు
- సిట్ తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా




ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. ఈ కేసులో మిథున్ రెడ్డి ఏ4గా ఉన్నారు. వివరాలు 2లో..

## బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిపై జేసీ ప్రభాకర్ రెడ్డి ఫైర్

- పెద్దారెడ్డి పాదయాత్రలో జేసీపై సిద్ధార్థ రెడ్డి విమర్శలు
- నీలాంటి బచ్చా లీడర్లు చాలా మంది వచ్చిపోయారన్న జేసీ
- రాత్రిపూట కన్ను ఎగరేస్తే ఎలా ఉంటుందో నీకు తెలుస్తుందని వార్నింగ్



వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిపై టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పాదయాత్ర సందర్భంగా పెద్ద పప్పూరులో జేసీ ప్రభాకర్ రెడ్డిని ఉద్దేశించి సిద్ధార్థ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. వివరాలు 2లో..



# ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసిన ఏపీ సీఎం చంద్రబాబు

- ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన
- అమిత్ షాతో సమావేశం
- ఏపీకి మరింత ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి

పబ్లిక్ వ్యూ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి మరింత ఆర్థిక సహాయం అందించాలని చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. రాష్ట్రం ఇంకా తీవ్ర ఆర్థిక వనరుల కొరతను ఎదుర్కొంటున్నందున, ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిన పెట్టడానికి కేంద్రం సహాయం అవసరమని ఆయన అమిత్ షాకు వివరించారు.

ఈ భేటీ సందర్భంగా, చంద్రబాబు వివిధ ప్రాజెక్టులు మరియు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం ఆవశ్యకతను వివరించారు. రాష్ట్ర విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొన్న ఆర్థిక నష్టాలను పరిగణనలోకి తీసుకోవాలని 16వ ఆర్థిక సంఘాన్ని కూడా ఆయన అభ్యర్థించారు. పోలవరం-బనకచెర్ల లింక్ ప్రాజెక్ట్ గురించి కూడా చర్చ జరిగింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా పోలవరం నుండి 200 టీఎంసీల వరద నీటిని కర్నూలు జిల్లాలోని బనకచెర్ల రెగ్యులేటర్‌కు మళ్లించి కరువు పీడిత రాయలసీమ ప్రాంతానికి ప్రయోజనం చేకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చంద్రబాబు తెలిపారు. గోదావరి నది మిగులు జలాలను ఉపయోగించుకోవడానికి ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న హక్కును చంద్రబాబు నొక్కి చెప్పారు. గోవా గవర్నర్‌గా సీనియర్ టీడీపీ నాయకుడు అశోక్ గజపతి రాజును నియమించినందుకు ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సరస్వత్‌తో రాయలసీమ ప్రాంతంలో ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ పరిశ్రమల స్థాపనపై చర్చించారు. అలాగే, విశాఖపట్నం మరియు విజయవాడలలో మెట్రో ప్రాజెక్టులపై చర్చించడానికి ఢిల్లీ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ కుమార్‌తో కూడా సమావేశమయ్యారు.

## సీమకు జలసిరులు... రేపు నీటిని విడుదల చేయనున్న చంద్రబాబు

- హంద్రీనీవా ఫేజ్-1 కాలువల సామర్థ్యం పెంపు
- శరవేగంగా పనులు పూర్తి
- 100 రోజుల్లోనే కాలువ విస్తరణ



హంద్రీనీవా ఫేజ్-1 కాలువల సామర్థ్యం పెంపుతో రాయలసీమలో తాగు, సాగునీటి కష్టాలు తీరనున్నాయి. కూటమి ప్రభుత్వం వంద రోజుల్లోనే ఈ ప్రాజెక్టు పనులను పూర్తి చేసి చరిత్ర సృష్టించింది. కూటమి ప్రభుత్వం తీసుకున్న వేగవంతమైన నిర్ణయాలు, చూపిన చొరవ ఫలితంగా రాయలసీమకు జలసిరులు అందనున్నాయి. హంద్రీనీవా ఫేజ్-1 కాలువల విస్తరణ పనులు విజయవంతంగా పూర్తి కావడంతో సీమ జిల్లాలు సస్యశ్యామలం అయ్యేందుకు మార్గం సుగమం అయింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 17వ తేదీన నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద విస్తరణ పూర్తైన హంద్రీనీవా కాలువకు నీటిని విడుదల చేయనున్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా వంద రోజుల్లోనే ఈ కాలువ విస్తరణ పనుల లక్ష్యాన్ని పూర్తి చేసింది.

**పరుగులు తీసిన ప్రాజెక్టు పనులు**

రూ.696 కోట్లతో చేపట్టిన ఈ విస్తరణ పనులతో హంద్రీనీవా ఫేజ్-1 కాలువ ప్రవాహ సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెరిగింది. రాయలసీమకు తాగు, సాగునీరు అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫేజ్-1, ఫేజ్-2 కాలువ పనులను పరుగులు పెట్టించారు. రోజువారీ లక్ష్యాలను నిర్దేశించి వివరాలు 2లో..

## రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని మాకైతే తెలియదు.. మీకు తెలుసా?

- వీరసావర్కర్‌కు వ్యతిరేకంగా రాహుల్ చేసిన వ్యాఖ్యలపై పిటిషన్
- తన పిటిషన్ రాహుల్ గాంధీ చదివేలా ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టును కోరిన పిటిషనర్
- రాహుల్ గాంధీపై పరువు నష్టం కేసు పెట్టేందుకు న్యాయపరమైన అవకాశం ఉందన్న హైకోర్టు



పబ్లిక్ వ్యూ డెస్క్:కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని మాకు తెలియదు, మీకేమైనా తెలుసా? అని పిటిషనర్‌ను బాంబే హైకోర్టు ప్రశ్నించింది. వీర సావర్కర్‌పై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ఒక వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారు. రాహుల్ గాంధీ తన పిటిషన్ కాపీని చదవాలనే ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ బాంబె హైకోర్టును కోరారు. వివరాలు 2లో..

## ఆయుధాలు ఇస్తే నువ్వు నేరుగా మాస్కోపై దాడి చేయగలవా?

- ఇటీవల ట్రంప్-పుతిన్ మధ్య ఫోన్ కాల్ సంభాషణ
- ట్రంప్ ప్రతిపాదనకు నో చెప్పిన పుతిన్!
- అనంతరం జెలెన్ స్కీతో ట్రంప్ కీలక చర్చలు!




పబ్లిక్ వ్యూ డెస్క్: ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన వైఖరిని మార్చుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటిదాకా శాంతి మంత్రం జపించిన ట్రంప్... ఇకపై రష్యాను ఒత్తిడిలోకి నెట్టేందుకు ప్రయత్నాలు ప్రారంభించినట్లు తాజా పరిణామాలు చెబుతున్నాయి. వివరాలు 2లో..

## శుభంగా భూమికి తిరిగొచ్చిన శుభాంశు శుక్లా కాలిఫోర్నియాలో స్పేస్ క్రాఫ్ట్ ల్యాండింగ్

- అంతరిక్షం నుంచి కాలిఫోర్నియాలో ల్యాండ్ అయిన శుభాంశు శుక్లా!
- శుభాంశుతో పాటు మరో ముగ్గురు వ్యోమగాములతో కూడిన వ్యోమనౌక
- 22 గంటల సుదీర్ఘ ప్రయాణం తర్వాత భూమిపైకి చేరిన నౌక
- ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు వ్యోమగాములు



పబ్లిక్ వ్యూ డెస్క్:భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు మరో ముగ్గురు వ్యోమగాములు సురక్షితంగా భూమికి చేరుకున్నారు. వీరు అంతరిక్షంలో 18 రోజులు గడిపిన అనంతరం 22 గంటల సుదీర్ఘ ప్రయాణం చేసి భూమిపై దిగారు. కాలిఫోర్నియా సమీపంలోని సముద్రంలో నలుగురు వ్యోమగాములతో కూడిన వ్యోమనౌక దిగింది. వారిని ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించనున్నారు. భారత కాలమానం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 3.01 గంటలకు వారు భూమిని చేరారు.జూన్ 25న అంతరిక్షంలోకి వెళ్లిన శుభాంశు బృందం అక్కడ పలు కీలక పరిశోధనలు నిర్వహించింది. వివరాలు 2లో..

జగన్‌ను కలిసిన కరేడు గ్రామ రైతులు...

## భూసేకరణను అడ్డుకోవాలని వినతి

- కరేడు భూముల్లో సోలార్ పరిశ్రమ
- ఇటీవలే భూసేకరణకు నోటిఫికేషన్ జారీ
- తీవ్రంగా వ్యతిరేకిస్తున్న రైతులు



నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో తమ సారవంతమైన భూములను ఇండోసోల్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించడాన్ని నిరసిస్తూ ఆందోళన చేస్తున్న రైతులు మంగళవారం నాడు మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్‌ను కలిశారు. సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉండే తమ సంట భూములను సోలార్ పరిశ్రమకు ఇవ్వకుండా నిలుపుదల చేయాలని కోరుతూ జగన్‌కు వినతిపత్రం అందజేశారు.రైతుల సమస్యలను సావధానంగా విన్న జగన్, అన్నదాతలకు వైసీపీ ఎప్పుడూ వివరాలు 2లో..

## ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం అఖిలపక్ష సమావేశం... హాజరైన టీడీపీ నాయకులు

- ఎన్నికల విధానాల్లో సంస్కరణ, ఓటరు జాబితాల్లో సంస్కరణలపై చర్చ
- అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిన ఈసీ
- సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఢిల్లీ వచ్చి సమావేశంలో పాల్గొన్న టీడీపీ బృందం




పబ్లిక్ వ్యూ డెస్క్: సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల విధానాల్లో సంస్కరణలు, వివరాలు 2లో..

## మల్లు భట్టివిక్రమార్కకు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు లీగల్ నోటీసులు

- రోహిత్ వేముల ఆత్మహత్య అంశంపై రామచందర్ రావుపై ఆరోపణలు
- తనకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని బీజేపీ అధ్యక్షుడి డిమాండ్
- లేదంటే రూ. 25 కోట్లకు పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరిక



పబ్లిక్ వ్యూ డెస్క్: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు లీగల్ నోటీసులు పంపించారు. రోహిత్ వేముల ఆత్మహత్య అంశంపై భట్టివిక్రమార్క చేసిన వ్యాఖ్యలకు సంబంధించి ఆయన వివరాలు 2లో..

# రూ. లక్ష కోట్ల పెట్టుబడులకు 95 సంస్థలు ముందుకువచ్చాయి

- మొదటి పేజీ తరువాయి
తదితర శాఖల్లో డ్రోన్‌ల వినియోగంపై నెలకు ఒక జిల్లాలో ఈవెంట్లు నిర్వహించి ప్రజలను చైతన్యపరచాలని సూచించారు.

మనమిత్ర సేవలు మరింత సులభతరం

పౌరసేవల్లో సరికొత్త అధ్యాయాన్ని సృష్టించిన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలను మరింత విస్తృతపరచాలని మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. మొత్తం 702 సేవలలో 535 సేవలను ఇప్పటికే మనమిత్ర ద్వారా అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు తమకు అవసరమైన సర్టిఫికెట్ల కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి చెక్ పెట్టాలని, కుల ధృవీకరణ పత్రంతో సహా విద్యాసంబంధిత అన్ని రకాల సర్టిఫికెట్లు బ్లాక్ చైన్‌తో అనుసంధానం చేసి మనమిత్ర ద్వారా సులభతరంగా పత్రాలు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

రాష్ట్రంలోని 45,000 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి స్కూలుకు ఇంటర్నెట్ కనెక్టివిటీ ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి వంటి ఎయిర్‌పోర్టుల్లో అంతరాయం లేని ఫోన్ కనెక్టివిటీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ఐటీ అండ్ సీ స్పెషల్ సెక్రటరీ సుందర్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిశోర్, ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు సీఈఓ సాయికాంత్ వర్మ, ఆర్టీజీఎస్ సీఓ ప్రకార్ జైన్, ఏపీటీఎస్ ఎండీ సూర్యతేజ, తదితరులు పాల్గొన్నారు.

# ఆయుధాలు ఇస్తే నువ్వు నేరుగా మాస్కోపై దాడి చేయగలవా?

- మొదటి పేజీ తరువాయి
జులై 4న ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్స్కీతో జరిగిన ఒక ప్రైవేట్ సంభాషణలో, అవసరమైన ఆయుధాలు అందిస్తే మాస్కో మరియు సెయింట్ పీటర్స్‌బర్గ్‌లతో సహా రష్యా లోపల దాడులను తీవ్రతరం చేయగలరా? అని ట్రంప్ ప్రశ్నించినట్లు ఓ కథనం వచ్చింది.ఆ కథనం ప్రకారం... రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ట్రంప్ ఫోన్ కాల్ సంభాషణ తీవ్ర నిరాశాజనకంగా ముగిసిన తర్వాత జెలెన్ స్కీతో ఈ చర్చ జరిగింది. కాల్పుల విరమణ చర్చలకు రష్యా నిరాకరించడంపై అమెరికాలో పెరుగుతున్న అసంతృప్తిని ఇది సూచిస్తోంది. రష్యాను నేరుగా ఎదుర్కోవడానికి వెనుకడుగు వేస్తారన్న ట్రంప్ మునుపటి అభిప్రాయానికి ఇది భిన్నమైన వైఖరిగా భావిస్తున్నారు. రష్యన్లకు ఏదో విధంగా బాధ కలిగించి, వారిని చర్చలకు రప్పించడమే ట్రంప్ కొత్త వ్యూహమని అంతర్జాతీయ నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా దీర్ఘ శ్రేణి ఆయుధాలను ఉక్రెయిన్‌కు అందిస్తుందా లేదా అనేది స్పష్టంగా తెలియకపోయినా, రష్యా భూభాగంపై మరింత దూకుడు దాడులకు పాశ్చాత్య దేశాలు, మరియు అమెరికా విధాన రూపకర్తలలో మద్దతు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్‌కు కొత్త ఆయుధాలను అందిస్తామని ట్రంప్ బహిరంగంగా ప్రకటించడం, అలాగే 50 రోజుల్లో శాంతి ఒప్పందం కుదరకపోతే రష్యా ఎగుమతుల కొనుగోలుదారులపై ఆంక్షలు విధిస్తామని బెదిరించడం వంటి పరిణామాలు మాస్కో మొండి వైఖరి కారణంగానే చోటుచేసుకున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు.

# మిథున్ రెడ్డికి హైకోర్టులో షాక్

- మొదటి పేజీ తరువాయి
మద్యం అమ్మకాల్లో పారదర్శకతను తగ్గించేందుకు ఆన్ లైన్ పేమెంట్ విధానాన్ని మాన్యువల్ మోడల్ గా మార్చడంలో మిథున్ రెడ్డిది కీలక పాత్ర అని సిట్ తరపు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. ముడుపులు ఇచ్చిన కంపెనీలకే మద్యం సరఫరా అనుమతులు ఇచ్చారని, దీని కారణంగా ప్రభుత్వ ఖజానాకు రూ. 3,500 కోట్ల నష్టం వాటిల్లిందని చెప్పారు.

ఈ స్కామ్ లో మిథున్ రెడ్డి మాస్టర్ మైండ్ అని లూథ్రా కోర్టుకు తెలిపారు. ఎంపీ పదవిని దుర్వినియోగం చేశారని చెప్పారు. మిథున్ రెడ్డికి నేర చరిత్ర ఉందని... ఆయనపై ఇప్పటికే 8 కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ ను కొట్టివేయాలని కోరారు.

మిథున్ రెడ్డి తరపున టి.నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం విధానంతో మిథున్ రెడ్డికి సంబంధం లేదని ఆయన కోర్టుకు తెలిపారు. షరతులతో కూడిన ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరారు. ఇటీవలే ఈ వాదనలను విన్న హైకోర్టు ఈరోజుకు తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ ను కొట్టివేస్తూ ఈరోజు తీర్పును వెలువరించింది.

## రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని

# మాకైతే తెలియదు.. మీకు తెలుసా?

- మొదటి పేజీ తరువాయి
అయితే, మీ పిటిషన్‌ను చదవమని రాహుల్ గాంధీని ఎలా బలవంతం చేస్తారని హైకోర్టు పిటిషనర్‌ను ప్రశ్నించింది.

ప్రతిపక్షంలో ఉన్న రాహుల్ గాంధీ గందరగోళం సృష్టిస్తున్నారని, ఒకవేళ ఆయన ప్రధానమంత్రి అయితే విధ్వంసం సృష్టిస్తారని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన హైకోర్టు, ఆయన ప్రధాని అవుతారని మీకు తెలుసా అంటూ ప్రశ్నించింది.

అదే సమయంలో, రాహుల్ గాంధీపై పరువునష్టం కేసు పెట్టేందుకు పిటిషనర్‌కు న్యాయపరమైన అవకాశం ఉందని పేర్కొంది. ఈ అంశంపై సావర్కర్ మనవడు పుణే కోర్టును ఆశ్రయించగా, అక్కడ దీనిపై విచారణ జరుగుతుందని న్యాయస్థానం గుర్తు చేసింది. దీనిపై సుప్రీంకోర్టులో కూడా విచారణ జరిగిందని, అక్కడ ఆ పిటిషన్‌ను కొట్టివేశారని తెలిపింది.

2022లో మహారాష్ట్రలో రాహుల్ గాంధీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, సావర్కర్ బ్రిటిష్ సేవకుడని ఆరోపించారు. బ్రిటిష్ నుంచి పెన్షన్ కూడా తీసుకున్నారని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు అప్పట్లో దుమారం రేపాయి. దీంతో సావర్కర్ మనవడు పుణే కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, విచారణ కొనసాగుతోంది.

# సీమకు జలసిరులు... రేపు నీటిని విడుదల చేయనున్న చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి
పనులను వేగవంతం చేశారు. ప్రస్తుతం ఫేజ్-1 కాలువ విస్తరణతో అదనంగా 1,600 క్యూసెక్కుల నీటిని తరలించే అవకాశం ఏర్పడింది. దీనితో జీడిపల్లి రిజర్వాయర్‌ను పూర్తి సామర్థ్యంతో నింపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ ప్రాజెక్టు ద్వారా కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లోని ఆయకట్టుకు సాగునీరు, 33 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందనుంది.

### 12 ఏళ్ల తర్వాత 40 టీఎంసీల వినియోగం

మల్యాల నుంచి జీడిపల్లి వరకు 216 కిలోమీటర్ల మేర హంద్రీనీవా కాలువ విస్తరణ పనులు పూర్తి కావడంతో జీడిపల్లి, కృష్ణగిరి, పత్తికొండ, గాజులదిన్నె సహా రాయలసీమ జిల్లాల్లోని స్థానిక చెరువులను కూడా నీటితో నింపనున్నారు. దీంతో సీమ జిల్లాల్లో భూగర్భజలాలు గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. గతంలో హంద్రీనీవా ఫేజ్-1 కాలువ పూర్తి సామర్థ్యం 2,200 క్యూసెక్కులు మాత్రమే ఉండటంతో కేవలం 1-2 సార్లు మాత్రమే వరద సమయంలో 40 టీఎంసీల నీటిని వినియోగించుకున్నారు. ఇప్పుడు కాలువల సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెరగడంతో, ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం మేరకు 40 టీఎంసీల వరద జలాలను ఈ ఏడాదిలో రాయలసీమ జిల్లాలకు వినియోగించుకునే అవకాశం కలిగింది. నెలకు దాదాపు 4.27 టీఎంసీల చొప్పున నాలుగు నెలల వరద కాలంలో అదనంగా 17.10 టీఎంసీల నీటిని తీసుకునే అవకాశం ఈ విస్తరణ పనుల ద్వారా ఏర్పడింది. హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టుకు కేటాయించిన 40 టీఎంసీల నీరు కర్నూలు, అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాల తాగు, సాగునీటి కష్టాలను తీర్చనుంది. హెచ్ఎన్ఎస్ఎస్ ఫేజ్-1 ద్వారా నంద్యాల జిల్లాలో 2,906 ఎకరాలు, కర్నూలు జిల్లాలో 77,094 ఎకరాలు, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాల ఆయకట్టుకు నీరు అందనుంది. ఫేజ్-2 ప్రాజెక్టులో భాగంగా అనంతపురం జిల్లాలో మరో 2.27 లక్షల ఎకరాలు, కడప జిల్లాలో 37,500 ఎకరాలు, చిత్తూరు జిల్లాలో 1.40 లక్షల ఎకరాల మేర ఆయకట్టుకు నీరు అందనుంది. మొత్తంగా ఫేజ్-1, ఫేజ్-2 ద్వారా 6 లక్షల పైచిలుకు ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందనుంది.

### కూటమి ప్రభుత్వంతోనే మళ్లీ పనులు

2014-19 మధ్య రూ.4,317 కోట్లతో పాలనానుమతులు ఇచ్చిన అప్పటి టీడీపీ ప్రభుత్వం హంద్రీనీవా కాలువల విస్తరణ పనులను 47 శాతం మేర పూర్తి చేసింది. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి

వచ్చిన తర్వాత, 2025 ఏప్రిల్‌లో మొదలైన విస్తరణ పనులు కేవలం వంద రోజుల్లో పూర్తయ్యాయి. తదుపరి ఫేజ్-2 పనులను కూడా ఈ నెలాఖరుకు పూర్తి చేసి పుంగనూరు, కుప్పంలోని చివరి ఆయకట్టుకు కూడా నీరు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మొత్తం ప్రాజెక్టు కోసం రూ.3,890 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తోంది.

ఈ ప్రాజెక్టు పూర్తి కావడంతో రాయలసీమలో తాగు, సాగునీటి సమస్యలు పరిష్కారమై, ప్రాంతం అభివృద్ధి పథంలో పయనించేందుకు ఇది ఒక ముందడుగు అని చెప్పవచ్చు.

# మల్లు భట్టివిక్రమార్కకు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు లీగల్ నోటీసులు

- మొదటి పేజీ తరువాయి
తరపు న్యాయవాది విజయ్‌కాంత్ ద్వారా ఈ నోటీసులు పంపించారు.తనపై నిరాధార ఆరోపణలు చేసినందుకు మల్లు భట్టివిక్రమార్క మూడు రోజుల్లో బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆ నోటీసుల్లో డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో

రూ. 25 కోట్లకు పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. క్షమాపణ చెప్పని పక్షంలో క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని కూడా పేర్కొన్నారు.

## బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిపై జేసీ ప్రభాకర్ రెడ్డి ఫైర్

- మొదటి పేజీ తరువాయి
ఈ వ్యాఖ్యలపై జేసీ స్పందిస్తూ... నీలాంటి బచ్చా లీడర్లు ఎంతో మంది వచ్చి వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు. రప్పా రప్పా కాదు... రాత్రిపూట కన్ను ఎగరేస్తే ఎలా ఉంటుందో నీకు తెలుస్తుందని జేసీ వార్నింగ్ ఇచ్చారు. నువ్వు మాట్లాడే భాష మేం కూడా మాట్లాడగలం, నీకంటే ఎక్కువ బూతులు మాట్లాడగలమని చెప్పారు. కానీ, ఆ భాష తాము మాట్లాడితే ప్రజలు ఒప్పుకోరని అన్నారు. పొగరు తగ్గించుకుని మంచిగా ఉండాలని హితవు పలికారు. నీకు మంచి భవిష్యత్తు ఉంది, దాన్ని కాపాడుకో అని సూచించారు.

## శుభంగా భూమికి తిరిగొచ్చిన శుభాంశు శుక్లా కాలిఫోర్నియాలో స్పేస్ క్రాఫ్ట్ ల్యాండింగ్

- మొదటి పేజీ తరువాయి
ఈ 18 రోజుల్లో వీరు దాదాపు 96.5 లక్షల కిలోమీటర్లు ప్రయాణించారు. శుభాంశు శుక్లా 60కి పైగా శాస్త్రీయ పరిశోధనల్లో పాల్గొన్నారు. అంతరిక్షంలో ఉన్న సమయంలో ఈ బృందం 230 సూర్యోదయాలను చూసింది.

జగన్‌ను కలిసిన కరేడు గ్రామ రైతులు...

## భూసేకరణను అడ్డుకోవాలని వినతి

- మొదటి పేజీ తరువాయి
అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి తరపున ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి, భూముల పరిరక్షణకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జగన్ ఇచ్చిన హామీతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కరేడు గ్రామ రైతులు గత కొంతకాలంగా తమ భూములను ఇండోసోల్ పరిశ్రమకు కేటాయించడంపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే భూసేకరణ నోటిఫికేషన్ ఇవ్వడంతో వారు భగ్గుమన్నారు. అప్పటినుంచి వివిధ రూపాల్లో నిరసనలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలోనే వారు జగన్ ను కలిశారు. జగన్ ను కలిసిన సమయంలో రైతుల వెంట కందుకూరు అసెంబ్లీ స్థానం వైసీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడారు. “రెండు మూడు నెలలుగా ఈ భూముల గురించి రైతులు పోరాడుతున్నారు. ఏడాదికి రెండు పంటలు పండే భూములు వారి నుంచి లాక్కునే ప్రయత్నం జరుగుతుంది. రైతులు తమ గోడు జగన్ గారిని కలిసి చెప్పుకున్నారు. ఇండోసోల్ కంపెనీకి మా ప్రభుత్వ హయాంలో మరో చోట భూములు కేటాయించాం. కానీ మేం కేటాయించిన చోట కాకుండా, ఇండోసోల్ కంపెనీకి ఈ కూటమి ప్రభుత్వం కరేడు వద్ద భూములు కేటాయించింది. దీనిని మేం వ్యతిరేకిస్తాం అని జగన్ గారు చెప్పారు. ఇది అన్యాయమన్నారు. రైతులను ఇబ్బంది పెట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సారవంతమైన భూములు రైతులకే చెందాలి కానీ, ఇలాంటి భూములు ఇవ్వకూడదన్నారు. సాగుకు నిరుపయోగం అయిన భూములు ఇస్తే ఎలాంటి అభ్యంతరం లేదని జగన్ గారు చెప్పారు” అని వివరించారు.

## ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం అఖిలపక్ష సమావేశం... హాజరైన టీడీపీ నాయకులు

- మొదటి పేజీ తరువాయి
ఓటరు జాబితా సవరణలపై చర్చించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం ఢిల్లీలో అఖిల పక్ష సమావేశం నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ (టీడీపీ) తరపున పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు యాదవ్, టీడీపీ ఎంపీలు ఈ సమావేశానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస రావు మాట్లాడుతూ, ఓటరు జాబితాల్లోని లోపాలను సరిచేయాలన్న ఎన్నికల సంఘం లక్ష్యాన్ని స్వాగతించారు. కేంద్ర ఎన్నికల సంఘంపై తమకు పూర్తి నమ్మకం ఉందని స్పష్టం చేశారు. ఓటరు గుర్తింపులో ఆధార్‌ను ఏకైక ఆధారంగా పరిగణించకూడదని సూచించిన టీడీపీ, 11 రకాల గుర్తింపు పత్రాలను అంగీకరించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయాన్ని స్వాగతించింది.

### ఆధునిక సాంకేతికత వినియోగం, డూప్లికేట్ ఓట్ల తొలగింపు

డూప్లికేట్ ఓటర్లను తొలగించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సహాయంతో ఆధునిక సాంకేతికతను వినియోగించాలని పల్లా శ్రీనివాస రావు సూచించారు. ప్రతి ఓటరుకు ప్రత్యేక డోర్ నంబర్ కేటాయించడం ద్వారా డేటా చోరీని నిరోధించి, యూనిక్ ఓటర్ ఐడెంటిటీని సృష్టించవచ్చని ఆయన పేర్కొన్నారు.

### పౌరసత్వ నిర్ధారణపై సుప్రీంకోర్టు తీర్పు ప్రస్తావన

ఓటరు జాబితా పరిశీలనలో ఎన్నికల సంఘానికి ప్రత్యేక హక్కులు ఉన్నప్పటికీ, పౌరసత్వ నిర్ధారణ వారి అధికార పరిధిలో లేదని, 1995 సుప్రీంకోర్టు లాల్ బాబు హుస్సేన్ కేసు తీర్పును ఆయన గుర్తు చేశారు. అభ్యంతరాలు లేవనెత్తిన వారే ఆధారాలు సమర్పించాలని, ఆధారాలు చూపలేకపోయినంత మాత్రాన ఓటర్ల హక్కును రద్దు చేయడం సరికాదని స్పష్టం చేశారు.

### బీహార్‌లో తొలగింపు ప్రక్రియపై ఆందోళన

బీహార్‌లో ఓటర్ల తొలగింపు ప్రక్రియ కారణంగా గందరగోళం నెలకొందని, గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యత తక్కువగా ఉండటం, ఆధార్ ఉన్నా ఇతర పత్రాలు లేని వారు ఎక్కువగా ఉండటం వల్ల నిజమైన ఓటర్లు తొలగింపుకు గురయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీహార్‌లో సుమారు 3 కోట్ల మంది ఓటర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడం ఆర్టికల్ 326కు విరుద్ధమని, గుర్తింపు పత్రాలు లేని వారు భారతీయులేనని నిర్ధారించే బాధ్యత ప్రభుత్వ సంస్థలదేనని ఆయన అన్నారు.

### టీడీపీ సిఫార్సులు...

టీడీపీ తరపున పల్లా శ్రీనివాస రావు, ఓటర్లకు అన్యాయం జరగకుండా న్యాయపరమైన, పారదర్శకమైన విధానాలను అమలు చేయాలని ఎన్నికల సంఘాన్ని కోరారు.

# సంపాదకీయం

## ఆధ్యాత్మికం: మౌనమే విజయానికి కీలకం...

సరిగ్గా మాట్లాడటం ఎంత కష్టమో, మౌనంగా ఉండటమూ అంతే కష్టం. అది మనసుకు సంబంధించిన భాష. వాక్కు అసలు పలకకపోవడం మౌనం కాదు. వాక్కును నియంత్రించడం మౌనం. అది ఒక యోగం, ఒక యాగం, సకలభాషలూ సమ్మిళితమైన విశ్వభాష. మౌనంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు. మౌనం చాలా శక్తివంతమైన ఆయుధంగా ఉపయోగపడుతుంది. మాటల ద్వారా సాధించలేనిది మౌనం ద్వారా సాధించవచ్చు మౌనంగా ఉండటం వల్ల ఎదుటివారి మాటలు, భావాలు బాగా వినడానికి, అర్థం చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. అన్ని వైపుల నుంచీ సమున్నతమైన భావాలను, ఆలోచనలను ఆత్మీయంగా ఆహ్వానించమంటుంది రుగ్వేదం. అలా చేయాలంటే మౌనాన్ని ఆచరించడం ఎంతో ముఖ్యమని చాణక్యుడు చెబుతున్నారు. అలా మౌనంగా ఉన్నవాడే ఎప్పుడూ ప్రశాంతతను పొందగలడని ఆయన అంటున్నారు. మౌనంలో ఎంతో మహత్తరశక్తి ఉంది. మాట్లాడటం వెండి అయితే.. మౌనం బంగారం అంటారు. మితంగా మాట్లాడటమూ మౌనమే అని చెబుతోంది మహాభారతం. హితంగా, మితంగా మాట్లాడలేకపోతే మౌనమే మేలని విదురనీతి ద్వారా తెలుస్తోంది. మౌనం మాట్లాడినంత తీయగా ... మరే భాషా మాట్లాడలేదు. మాటలకు అందని కమ్మని భావాలు మౌన భాషకు ఉంటాయి. విమర్శలు వచ్చినప్పుడు వెంటనే ప్రతిస్పందించకుండా మౌనంగా ఉండి, వారి మాటలు పూర్తిగా విని, ఆ తర్వాత ఆలోచించి సమాధానం ఇవ్వాలి. ఇది మిమ్మల్ని మరింత ప్రశాంతంగా, తెలివిగా కనిపించేలా చేస్తుంది.అవసరం లేని విషయాల్లో జోక్యం చేసుకోకుండా, మౌనంగా ఉండటం వలన అనవసర వివాదాలకు, గొడవలకి దూరంగా ఉండేందుకు మౌనం ఎంతగానో ఉపయోగపడుతుంది. మౌనం పట్ల విశ్వాసం, గౌరవం ఉన్నవాళ్లకే మౌనం విలువ తెలుస్తుంది. ఆదిశంకరులు, విద్యారణ్యస్వామి, రామకృష్ణ పరమహంస, రమణమహర్షి, శ్రీ చంద్రశేఖర సరస్వతి స్వామి.. పలువురు ఆధ్యాత్మిక వేత్తలు, మహనీయుల సందేశాలు, ఉపదేశాలు సాధకులకు మౌనం ... మితంగా.. మాట్లాడడం వలన అంత శక్తిని సాధించారు.

మన సనాతన సంప్రదాయంలో మహానుభావులుగా చెప్పుకునే వారు ప్రబోధాలను, ప్రవచనాలను మౌనంగానే ఆలకించి, అవగాహన చేసుకుని హృదయాల్లో నిక్షిప్తం చేసుకున్నారు. అలాంటి వారందరికీ మౌనసాధనే ప్రధాన సాధనమైంది.

పాపపరిహారార్థం నిర్దేశితమైన అయిదు శాంతుల్లో మౌనం ఒకటని పురాణాలు చెబుతున్నాయి. అవి- 1.జపం 2.మౌనం 3.పశ్చాత్తాపం 4.శాంతి 5.దానం

మౌనంగా ఉండటం వలన ఆలోచించడానికి, విషయాలను విశ్లేషించడానికి తగిన సమయం దొరుకుతుంది. దీనివల్ల సరైన నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. మౌనంగా ఉండటం వలన ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది.అయితే, అవసరమైనప్పుడు ఎంతవరకు మాట్లాడాలో అంతవరకే మాట్లాడాలి. ఇతరులను బాధ పెట్టే విధంగా మాట్లాడటం.... పరుష వచనాలు పలకడం .... అబద్ధాలాడటం, చాడీలు చెప్పడం... అసంబద్ధంగా ప్రేలాపనలు చేయడం- ఈ నాలుగూ నోటినుంచి వచ్చే దోషాలని చెబుతారు. వీటన్నింటికీ పరిహారం మౌనం. మౌనవ్రతం వల్ల ఈ నాలుగు దోషాలూ దరి చేరవు. మౌనంగా ఉన్నప్పుడు మనసును ధ్యానానికి, వైరాగ్యానికి అంకితం చేసినట్లయితే వారి జీవితానికి చరితార్థత ఏర్పడుతుంది. భగవంతుడికి అత్యంత ప్రీతిపాత్రమైన భాష మౌనమే. మనిషి మనుగడకు జీవనయాత్రకు శబ్దం ఎలా చోదక శక్తి అయిందో మౌనమూ అంతే! వినయం, శ్రవణం మౌనానికి అనుసంధానమైనప్పుడు.. అది విన్నవారికి గ్రహించే శక్తి పెరుగుతుంది. పాండవుల పురోహితుడు ధౌమ్యుడు ఉపదేశించిన సేవాధర్మనీతిని.... పాండవులు మౌనంగా, శ్రద్ధగా ఆలకించారు. విదురనీతి అంతా ధృతరాష్ట్రుడు విన్నదే. ...విశ్వామిత్రుడి యాగసంరక్షణార్థం వెళ్లినప్పుడు రామలక్ష్మణులు మహర్షి ఉపదేశమంతా మౌనంగా వింటూ ఆయన్ని అనుసరించారు. శిష్యుడి అభ్యుదయానికి.. రాణించడానికి.. మౌనమే ఎంతో దోహదం చేస్తుందని అలాంటి వారి ద్వారా తెలుస్తోంది.వానాకాలంలో కప్పలు బెకబెకమని అరుస్తాయి. పంచమ స్వరంలో మధురంగా పలికే కోయిల తనకిది సమయం కాదని మౌనంగా ఉండిపోతుంది. అలాగే మూరు?ల సభలో పండితుడైనవాడు మౌనంగానే ఉండిపోతాడు. అక్కడ మౌనమే పరమభూషణం. పరిశోధనలో ప్రవచన్నాన్ని వినే సందర్భంలో విజ్ఞత గలవాడు మౌనంగానే ఉంటాడు. మౌనం అలజడిని అశాంతిని అణచివేస్తుందంటారు బాపూజీ. మౌనంగా చేసే ప్రార్థనకు ఎంతో శక్తి.. మహిమ ఉంటాయి. మౌనంగా ఉన్నప్పుడు చుట్టూ జరిగే విషయాలను, ఎదుటివారి అభిప్రాయాలను గమనించడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. ఇది కొత్త అవకాశాలను గుర్తించడానికి, సరైన నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడుతుంది. కొన్నిసార్లు మనం మాట్లాడకుండా మౌనంగా ఉండటం వలన మన శక్తిని కూడదీసుకోవచ్చు. ఇది ముఖ్యమైన విషయాలపై దృష్టి పెట్టడానికి, మరింత సమర్థవంతంగా పని చేయడానికి ఉపయోగపడుతుంది. మౌనం శ్వాసను తగ్గించి ఆయుష్షును పెంచుతుంది. మనిషికి మానసిక ఆరోగ్యం ప్రసాదిస్తుంది. ఆంతరిక శక్తిని వృద్ధిచేస్తుంది. ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. యోగసూత్రాల్లో మౌనానికి ఇచ్చిన ప్రాధాన్యం ప్రశంసనీయమైనది. రజస్తమోగుణాలను తగ్గించి .. మౌనం సత్వగుణాన్ని పెంపొందింపజేస్తుంది. ముక్తికి ప్రధాన సోపానం మౌనమేనని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతున్నారు.

# ఘనంగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ అశోక్ పుట్టినరోజు వేడుకలు







**అమలాపురం (పబ్లిక్ వ్యూ) జూలై 15 :**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ముమ్మిడివరం నగర పరిధిలో పల్లిపాలెం సెంటర్లో ఉన్న రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ గృహమునందు ఈరోజు చెల్లి అశోక్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి, నాయకులు కార్యకర్తలతో భారీ కేక్ కట్ చేసి పుష్పగుచ్ఛాలతో ఆయనను ప్రత్యేకంగా అభినందించారు, ముమ్మడివరం నియోజకవర్గం నుండే కాక ఇతర నియోజకవర్గాల నుండి కూడా భారీగా నాయకులు కార్యకర్తలు, మిత్రులు, ఆత్మీయులు తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

అశోక్ కి ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు రావాలని నాయకులు కార్యకర్తలు కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు తాడి నరసింహారావు, క్లస్టర్ దొమ్మేటి రమణ కుమార్, పిల్లి నాగరాజు, గొల్లపల్లి గోపి, చిక్కల అంజిబాబు, ఏళ్ల ఉదయ్, కురసాల శివ, కాశి లాజర్, నీతిపూడి వంశీ, బూరుగు కళ్యాణ్, బొంతు నాగరాజు, గోదాసి పుండ్రిష్, తొతరమూడి జ్యోతి బాబు, బదుగు సందీప్ సాయి, మెండి కమల, వాసంశెట్టి అమ్మజి, బొక్క రుక్మిణి, పెదపూడి రుక్మిణి, ప్రసన్న, గిడ్డి రత్నశ్రీ, దూడల స్వామినాయుడు, బద్రి రమ, కాశి రామచంద్ర రావు, రెడ్డి సుబ్బారావు, నిమ్మకాయల విష్, జోగి రాంబాబు, ఎలమంచిలి రాజా, దోనబోయిన రాంకిరణ్, బొక్క అఖిల్, మిమ్మితి చిరంజీవి, గోదాసి గణేష్, మొదలగు వారు పాల్గొన్నారు.

# ధర్మశ్రీ కి శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకులు.

**రాంబిల్లి మండలం పబ్లిక్ వ్యూ జులై 15:** ఎలమంచిలి నియోజకవర్గనికి వైసిపి పార్టీకి సమన్వయకర్తగా నియమించిన సందర్భంగా మంగళవారం సాయంత్రం 3 గంటలకు ధర్మ శ్రీ స్వగృహమునందు వైయస్సార్సీపి నాయకులు అంతా మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమము సీనియర్ నాయకుడు మామిడివాడ మాజీ సర్పంచ్ నెట్టెం సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మామిడివాడ వైఎస్ఆర్ సిపి గ్రామ పార్టీ అద్యక్షులు మోటూరు రాఘవేంద్ర, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# ఏటికొప్పాక బొమ్మలపై ఢిల్లీలో అవార్డు అందుకున్న కలెక్టర్ విజయ క్రిష్ణన్






**అనకాపల్లి( పబ్లిక్ వ్యూ), జులై 14:** అందానికి నైపుణ్యానికి పేరొందిన ఎలమంచిలి ఏటికొప్పాక లక్కబొమ్మలకు సంబంధించి తమదైన ప్రత్యేకతతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. సోమవారం న్యూఢిల్లీ లోని భారత్ మండపంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన 'ఒక జిల్లా – ఒక ఉత్పత్తి ( ఓడీఓపీ)' అవార్డుల ప్రదానోత్సవంలో భాగంగా ఏటికొప్పాక లక్కబొమ్మలు ఎంపికై, జిల్లాకు అరుదైన గౌరవాన్ని తీసుకొచ్చాయి. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్త చేతులు మీదుగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఏటికొప్పాక లక్కబొమ్మలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయని కలెక్టర్ పేర్కొన్నారు. అవార్డుతో లక్కబొమ్మల ఖ్యాతి మరింత పెరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత శాఖా మంత్రి సవిత, కమిషనర్ జి.రేఖారాణి, ఏపీ పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి.సిసోడియా తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో తొలి అడుగు...



**ముఖ్యఅతిథిగా రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గూనూరు. మల్లు నాయుడు.**

**చోడవరం పబ్లిక్ వ్యూ జులై 15:**కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారకా నగర్ లో ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు పాల్గొని ఇంటింటికి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం తొలి అడుగు కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు సహకారంతో తొలే అడుగు వేసామని ఈ సందర్భంగా తెలుపుతూ రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి సంక్షేమం నిర్వహిస్తామని అలాగే ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని తెలియజేశారు త్వరలో చోడవరంలో అన్న క్యాంటీన్ ప్రారంభిస్తామని ఉచిత గ్యాస్ సిలిండర్ తల్లికి వందనం విజయవంతంగా పూర్తి చేసామని ఈ సందర్భంగా గుర్తు చేశారు గత ప్రభుత్వంలో దోచుకోవడం దాచుకోవడం తప్ప మరి ఏ కార్యక్రమాలు చేపట్టలేదని ఎద్దేవ చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు లాంటివని రానున్న రోజుల్లో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారని అలాగే మీకు ఏమైనా సమస్యలు ఉన్నచో తెలియజేసినట్లయితే వాటిని పరిష్కార దిశగా ముందుకు వెళతామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి పంచాయతీ టౌన్ అధ్యక్షులు చిన్నా, బమ్మిడిపాటి వారి సత్రం చైర్మన్ విస్సు, పంచాయతీ సీనియర్ మెంబర్ శ్రీనివాస్, బాలి బోయిన దేవుడు, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# జాబ్ మేళాలో వందలాదిగా పాల్గొన్న నిరుద్యోగ యువతీ యువకులు...





**నక్కపల్లి (పబ్లిక్ వ్యూ) జూలై 15** అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండల హెడ్ క్వార్టర్ డిగ్రీ కళాశాల నందు మంగళవారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో జిల్లా నలుమూలల నుంచి వందలాదిగా వచ్చి ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారు 14 కంపెనీల నుంచి, ఇంటర్వ్యూలు ద్వారా నియోజకవర్గం లో 225 మందికి ఉద్యోగాలు లభించాయని పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు.

హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి ద్వారా జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి గోవిందరావు పర్యవేక్షణ లో మంచి జరుగుతుంది అని వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో, నాలుగు మండలాలకు చెందిన, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గింజల లక్ష్మణరావు, కొప్పిశెట్టి బుజ్జి, కురుందాసు నూకరాజు, వైబోయిన రమణ, లాలం కాశి నాయుడు, అమలకంటి అబద్ధం, నక్కపల్లి ఎం డి ఓ సీతారామరాజు, కళాశాల ప్రిన్సిపాల్ బేగం, బిజెపి నాయకులు కోసూరు శ్రీనివాసరావు,, పాల్గొన్నారు

## ధర్మశ్రీ కి శుభాకాంక్షలు తెలియజేసిన బొడ్డెడ.



**మునగపాక మండలం ( పబ్లిక్ వ్యూ ) జులై 15:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు నూతనంగా నియమితులైన యలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్తగా మాజీ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ నియమితులైన సందర్భంగా ధర్మ శ్రీ స్వగృహమునందు మంగళవారం ఉదయం 10 గంటలకి బొడ్డేడ ప్రసాద్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి దుస్సాలువతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలోమునగపాక మండలం ప్రజా ప్రతినిధులు, వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## మీడియెషన్ ఫర్ నేషన్ పై వన్ కె ర్యాలీ





**అమలాపురం (పబ్లిక్ వ్యూ) జూలై 15:**ముమ్మిడివరం మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ రహంతుల్లా ఆధ్వర్యంలో స్థానిక కోర్టు వద్ద మీడియేషన్ ఫర్ నేషన్ అనే అంశంపై 1 కే వాక్ ర్యాలీని న్యాయమూర్తి మహమ్మద్ రహంతుల్లా ప్రారంభించారు. ఈ ర్యాలీలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు మరియు పారా లీగల్ వాలంటరీస్ ర్యాలీగా కోర్టు నుండి ప్రధాన రహదారి మీదగా ముమ్మడివరం గాంధీ సెంటర్ మీదగా తిరిగి కోర్టు వరకు ర్యాలీగా నడక సాగింది. న్యాయవాదులు మీ డెసిషన్ యొక్క ప్రయోజనాలను వివరిస్తూ న్యాయవాదులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించుకోవడం వల్ల సమయం, ధనం, ఆదా అవటంతో పాటు సమస్య సత్వరమే పరిష్కారం అవుతుందన్నారు. ఈనెల 10 వ తేదీ నుండి 16 వ తేదీ వరకు మధ్యవర్తిత్వంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అన్నారు. పెండింగ్ లో ఉన్న సివిల్ మరియు క్రిమినల్ కేసులను మధ్యవర్తిత్వం ద్వారా కక్షిదారులు పరిష్కరించుకోవచ్చు అన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం బారు అసోసియేషన్ అధ్యక్షులు వడ్డీ నాగేశ్వరరావు ఏ జి పి కాశి సిద్ధార్థ కుమార్ మీడియేషన్ అడ్వకేట్స్, ప్యానల్ అడ్వకేట్, కోర్టు సిబ్బంది, పోలీసు పారా లీగల్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## గోవా గవర్నర్గా నియమితులైన అశోక గజపతిరాజుకి శుభాకాంక్షలు తెలిపిన క్షత్రియులు



**నక్కపల్లి (పబ్లిక్ వ్యూ) జూలై 15** గోవా గవర్నర్ గా పూసపాటి అశోక గజపతిరాజు ను నియామకం పట్ల మండలానికి చెందిన పలువురు క్షత్రియులు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు వేంపాడు గ్రామంలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలవేసి స్వీట్ పంచారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల పలువురు క్షత్రియులు శుభాకాంక్షలు తెలిపారు, అశోక గజపతిరాజును గోవా గవర్నర్ గా అంకిత భావం తో పనిచేస్తారని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో అయినం పూడి అప్పలరాజు, విజయరాజు వెంకటపతి రాజు, వేగేశ్వర సూర్యనారాయణరాజు, రవిరాజు, అయినంపూడి రామకృష్ణంరాజు, కమ్మెల శివరామకృష్ణంరాజు (శివ ) తాతరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.గోవా గవర్నర్ గా పూసపాటి అశోక గజపతిరాజు ను నియామకం పట్ల మండలానికి చెందిన పలువురు క్షత్రియులు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు వేంపాడు గ్రామంలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలవేసి స్వీట్ పంచారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల పలువురు క్షత్రియులు శుభాకాంక్షలు తెలిపారు, అశోక గజపతిరాజును గోవా గవర్నర్ గా అంకిత భావం తో పనిచేస్తారని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో అయినం పూడి అప్పలరాజు, విజయరాజు వెంకటపతి రాజు, వేగేశ్వర సూర్యనారాయణరాజు, రవిరాజు, అయినంపూడి రామకృష్ణంరాజు, కమ్మెల శివరామకృష్ణంరాజు (శివ ) తాతరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి 25వ తేదీ వరకు పి4 గ్రామసభలు

**ఎంపీడీవో ఉమామహేశ్వరరావు**



**గూడెం కొత్త వీధి, (పబ్లిక్ వ్యూ) జూలై 15** : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 16వ తేదీ నుండి 25వ తేదీ వరకు పి4 గ్రామసభలు మండలంలో గల అన్ని పంచాయతీలలో నిర్వహించటం జరుగుతుందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. పబ్లిక్కు ప్రైవేటు పీపుల్ పార్టిస్పెషన్ యొక్క కార్యక్రమం గత ఉగాదిలో ప్రారంభమైందని అన్నారు. ఆర్థిక అసమానత్వాన్ని తొలగించి మెరుగైన జీవన ప్రమాణాన్ని ప్రజలకు అందించటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పేద కుటుంబాల జీవితాలలో వెలుగులను నింపటానికి ఈ కార్యక్రమం దోహదం చేస్తుందని పేద ధనిక వర్గాలను ఒకే వేదికపై తీసుకురావటం దీని యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు. అట్టడుగు స్థాయిలో ఉన్న బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని వారికి అన్ని విషయాల్లో చేదోడు వాదోడుగా ఉండటానికి దోహదం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## వ్యసనాల సంకెళ్లు తెంచుదాం

- కిరాణా,పాన్ షాపులు ఆకస్మిక తనిఖీ
- చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు.



**చింతపల్లి (పబ్లిక్ వ్యూ) జూలై 15** చింతపల్లి మండలకేంద్రంలో పాఠశాలలో దగ్గర ఉన్న కిరాణా, పాన్ షాపులు విస్తృతంగా తనిఖీ చేసిన చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు విద్యార్థుల భవిష్యత్తుకు భద్రత కల్పించేందుకు, పాఠశాలలు మరియు కళాశాలల పరిసర ప్రాంతాలను సురక్షితంగా ఉంచే లక్ష్యంతో, మంగళవారం చింతపల్లి లో జరిగిన ఆపరేషన్ సేఫ్ క్యాంపస్, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ ఆకస్మిక తనిఖీలలో భాగంగా, విద్యా సంస్థలకు సమీపంలో ఉన్న పాన్ షాపులపై ఎస్సై ప్రత్యేక దృష్టి సారించారు.
యువతను చెడు వ్యసనాల బారిన పడకుండా కాపాడటమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. తరచుగా పాన్ షాపులు, సిగరెట్ దుకాణాలు విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని నిషేధిత ఉత్పత్తులను విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో, చింతపల్లి పోలీసులు ఈ చర్యకు ఉపక్రమించారు. మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యా సంస్థల చుట్టూ ఉన్న పాన్ షాపుల్లో పోలీసులు, విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా, పాన్ షాపులలో అక్రమంగా నిల్వ ఉంచిన పొగాకు ఉత్పత్తులు, గుట్కా ప్యాకెట్లు, మరియు ఇతర నిషేధిత వస్తువులను అమ్మిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన దుకాణాలపై కేసులు నమోదు చేసి, జరిమానాలు విధించబడునని తేల్చి చెప్పారు. ఈ ఆపరేషన్ విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తల నుండి విశేష స్పందన పొందింది. ఇలాంటి చర్యలు విద్యార్థులలో వ్యసనాల పట్ల అవగాహన పెంచడమే కాకుండా, వారిని ఆరోగ్యకరమైన జీవనశైలి వైపు ప్రోత్సహిస్తాయని పలువురుఅభిప్రాయపడ్డారు. ప్రభుత్వం మరియు పోలీసులు భవిష్యత్తులో కూడాఇలాంటికార్యక్రమాలను కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.



**(పబ్లిక్ వ్యూ) జూలై 15**పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి, మండల కేంద్రంలో, సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ను నియోజకవర్గం రధసారధి రాష్ట్ర హెూంశేఖ మంత్రి గారు ఆదేశాలు మేరకు పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, అధ్యక్షతన నక్కపల్లి టిడిపి టౌన్ ప్రెసిడెంట్ అడ్డూరు లోవరాజు పర్యవేక్షణలో, డోర్ టూ డోర్ వెల్లి ప్రజలు ని కలిసి ఇప్పటికి వరకు గవర్నమెంట్ వచ్చిన తరవాత ఏమి లబ్ది పొందారు మరియు ఇంకా ఏమి సమస్యలు ఉన్నాయి ప్రజలును అడిగి తెలుసు కొని సమస్యను పరిష్కారం చేస్తాము అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో , కొప్పిశెట్టి వీరబాబు, మొండి నానాజీ, పచ్చిపులుసు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# కొప్పిశెట్టి బుజ్జి కి నక్కపల్లి పిఎసిఎస్ సొసైటీ పగ్గాలు





**నక్కపల్లి (పబ్లిక్ వ్యూ) జూలై 15** నక్కపల్లి పిఎసిఎస్ (సహకార సొసైటీ) అధ్యక్షులుగా, పుమాక ఆలయ మాజీ చైర్మన్, కొప్పిశెట్టి బుజ్జి నియమితులయ్యారు. సోమవారం సాయంత్రం ప్రభుత్వ నియామక ఉత్తర్వులు జారీ చేసింది. హెూంమంత్రి అనిత సిఫార్సు మేరకు, బుజ్జి కి ఈ పదవి లభించింది. 11 ఏళ్లపాటు టిడిపి కోసం ఎనలేని సేవ చేశారని, ఎన్నికల్లో కూడా ఉపమాక క్లస్టర్ పరిధిలో, తెలుగుదేశం పార్టీ గెలుపుకు కీలక పాత్ర పోషించారు, బుజ్జికు, నక్కపల్లి నుండి పలువురు టిడిపి నాయకులు, కేవీ సత్యనారాయణ, అల్లాడి తాతారావు, పెద్దిరెడ్డి రమేష్ , సన్యాసిరావు, కోసూరు శ్రీనివాసు శుభాకాంక్షలు తెలియజేశారు

# ఎమ్మెల్యే ఆందోళనతో దిగివచ్చిన ప్రభుత్వం

### సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ ప్రవేశ రద్దు ఉత్తర్వులు వెనక్కి తీసుకున్న విశ్వవిద్యాలయ అధికారులు





**చింతపల్లి (పబ్లిక్ వ్యూ) జూలై 15** చింతపల్లి సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నికల్ కళాశాలలో పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు చేపట్టిన ఆందోళనతో ప్రభుత్వం దిగి వచ్చింది. ఈ విద్యా సంవత్సరం సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలను నిలుపుదల చేస్తూ నాలుగు రోజుల క్రితం ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దాంతో ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు గిరిజన సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం దాంతో సోమవారం పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి శెట్టి వినయ్ లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఏ డి ఆర్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామితో ఈ సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నికల్ కళాశాల ప్రవేశాలను రద్దు చేయడంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం తొందరపాటుకు పాల్పడిందని ఆవేదన వ్యక్తపరచారు ప్రభుత్వానికి సంబంధం లేకుండా విశ్వవిద్యాల అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుపడుతూ పరిశోధన స్థానం ప్రధాన గేటు వద్ద ఆందోళన కార్యక్రమాన్ని రెండు మూడు గంటల పాటు తీవ్రమైన ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు దాంతోవిశ్వవిద్యాలయం రిజిస్టర్ ,జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లేలాఈకార్యక్రమం కొనసాగింది. దాంతో జరిగిన ఆందోళన కార్యక్రమం పరిస్థితులను ఏడిఆర్ ఉన్నతాధికారులకు వ్యవసాయవిశ్వవిద్యాలయం అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ ఏడాది కూడా యధావిధిగా వెబ్ కౌన్సిలింగ్ ద్వారా ఏడాది కూడా ప్రవేశాలను కొనసాగిస్తున్నట్లు, పాత ఉత్తర్వులను ఉపసంహరించుకుంటూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు దాంతో ఈ ఏడాది యధావిధిగానే సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నికల్ కళాశాలలో ప్రవేశాల కొనసాగింపు తో పాటు విద్యాభ్యాసానికి ఈ ప్రాంత విద్యార్థులకు అవకాశం కుదిరింది. ఎమ్మెల్యే శ్రీ మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి బయట నుంచి ఆందోళన చేపట్టడంతో మరల తిరిగి కళాశాల పునః ప్రారంభం కావడం పట్ల ఏజెన్సీ ప్రాంత ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

# బదిలీపై వెళ్తున్న రాజు మాష్టారుకు ఘన సన్మానం

- ఉపాధ్యాయుడు సమరెడ్డి రాజు సేవలు అపూర్వం.
- పోటి పరీక్షలలో విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు రాజు.
- పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ వి బలరాం, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు.



**ముంచంగిపుట్టు, (పబ్లిక్ వ్యూ) జూలై 15** మండలంలో గల దారెల పంచాయతీ, పేటమాలిపుట్టు పాఠశాలలో 8 సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్నా సమరెడ్డి రాజుకు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ వి బలరాం, విద్య కమిటీ సభ్యులు పాఠశాల సిబ్బంది మంగళవారం దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎస్ఎంసి కమిటీ ఛైర్మన్ వి బలరాం మాట్లాడుతూ.. రాజు మాష్టారు కేవలం విద్యాబోధననే కాక గ్రామంలో జరిగే ప్రతీ కార్యక్రమానికి తన సహాయ సహకారాలను అందిస్తూ, తలలో నాలుకలా ఉండేవారన్నారు. తమ గ్రామంలో 8 సంవత్సరాల కాలంలో ఉద్యోగ ప్రస్థానంలో గ్రామ విద్యార్థిని, విద్యార్థులతో పాటు బడిలో పిల్లలను చేర్పించడం, విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షల్లో ప్రస్తుత పోటీ ప్రపంచానికి సరిపడా జ్ఞానాన్ని అందించుటకు ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. గ్రామ యువతతో ప్రతి కార్యక్రమంలో మమేకమవుతూ గ్రామస్తులందరితో కలివిడిగా ఉంటూ మంచి అనుబంధాన్ని ఏర్పరచుకున్నారని, బదిలీ సందర్భంగా వేరే పాఠశాలలో వెళ్లినప్పటికీ వారిచ్చిన స్ఫూర్తి ఎన్నటికీ మరువలేనిదన్నారు. బదిలీపై వెళ్తున్న పాఠశాలల్లో సైతం ఇదే పంథాను అవలంబించి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. తమతో ఎంతో సన్నిహితంగా ఉండే రాజు మాష్టారు బదిలీపై వెళ్లడం బాధగా ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా వాలంటీర్, బోధనేతర సిబ్బంది రాజు మాష్టారు యొక్క సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి రమేష్, వైస్ సర్పంచ్ మధుబాల, ఉపాధ్యాయులు పద్మసేన్, అప్పలస్వామి, పార్వతి, ఇంద్రావతి, వి ఆర్ పి రుక్మందర్, గ్రామస్తులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాగమల్లేశ్వరరావు దాడి కేసులో ధూళిపాళ్ల నరేంద్రే సూత్రధారి

**తాడేపల్లి: (పబ్లిక్ వ్యూ) జూలై 15** .మన్నవ సర్పంచ్ నాగమల్లేశ్వరరావు పై దాడి ఘటనకు సూత్రధారి ధూళిపాళ్ల నరేంద్రేనని, ఈ కేసులు అతనిపై ఏ-1 కేసు నమోదు చేయాలని వైయస్ఆర్సీపీ పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీ డిమాండ్ చేశారు. తాడేపల్లి లోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కేవలం రాజకీయ కక్షతోనే 50-60 ఏళ్లుగా మన్నవలో రాజకీయంగా పదవుల్లో ఉన్న నాగమల్లేశ్వరరావును అంతమొందించేందుకే దాడి చేశారన్నారు. ధూళిపాళ్ల నరేంద్ర హత్యా రాజకీయాలపై చర్యలు తీసుకునే వరకు పోరాటం ఆపేదిలేదని తేల్చి చెప్పారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...

**సీసీ టీవీ పుటేజ్ తో గత్యంతరం లేకే 307 కేసు:**

పొన్నూరు పట్టణంలో కట్టెంపూడి అడ్డరోడ్డు వద్ద టీటైం సాక్షిగా జరిగిన దారుణమైన సంఘటన సీసీ కెమెరాల్లో రికార్డు అయింది. బాధితుడుకి మల్టిపుల్ ఇంజ్యూరీస్ ఉన్నాయి. రిబ్ పదిచోట్ల ఫ్రాక్చర్ అయింది. స్లీన్ రిమూవ్ చేశారు. బ్రెయిన్ లో మేజర్ ఇంజ్యూర్. రమేష్ ఆసుపత్రిలో క్షతగాత్రుడు ప్రాణంతో పోరాటం చేస్తున్నాడు. దాడి సీసీ పుటేజ్ పొన్నూరు దాటి ప్రపంచమంతా వ్యాపించినా ప్రభుత్వం నుంచి చర్యలు లేవు. నామ మాత్రంగా కొంతమంది అరెస్టులు చూపించారు. దాడి 5.05 గంటలకు జరిగితే 5.35 గంటలకు స్థానిక పోలీసులు దాడి ఘటనకు సంబంధించిన సీసీ పుటేజ్, టీ స్టాల్ యజమాని ఫోన్ తీసుకుని వెళ్లిపోయారు. దాడిని యాక్సిడెంట్ గా చిత్రీకరించడానికి ప్రయత్నం చేస్తుంటే... ప్రజలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు అంతకముందే సీసీ టీవీ పుటేజ్ రావడంతో గత్యంతరం లేక 307 కేసు నమోదు చేశారు.

**మన్నవ వైయస్ఆర్సీపీ ఆయువుపట్టు:**

దళిత సామాజిక వర్గానికి చెందిన నాగమల్లేశ్వరరావు కుటుంబం 1948 నుంచి క్రియాశీలక రాజకీయాల్లో ఉంది. ఆ గ్రామంలో వారి కుటుంబమే గడిచిన 50-60 ఏళ్లకు పైగా సర్పంచ్ గానూ, ఎంపీటీసీ గానూ ఎన్నికవుతూ వస్తోంది. ఒక్కసారి కూడా తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ, సర్పంచ్ గా గెలవలేకపోయింది. దాడికి గురైన నాగమల్లేశ్వరరావు 4 పర్యాయాలుగా సర్పంచ్ గా ఎన్నికవుతూ వస్తున్నారు. దళిత కుటుంబంలో పుట్టి అంబేద్కర్ స్ఫూర్తితో ఎదిగిన కుటుంబం. నలుగురు సోదరులు ఉంటే ముగ్గురు సోదరుల భార్యల్లో ఒకరు ఆర్డీఓ, మరొకరు డిప్యూటీ డైరెక్టర్ స్టాటస్టిక్స్, ఇంకొకరు బ్యాంకు మేనేజరుగా పనిచేస్తుండగా.. వారి పిల్లలు సాఫ్ట్ వేర్ రంగంలో స్థిరపడ్డారు. మన్నవ గ్రామం రిజర్వుడు స్థానం అయినా, కాకున్నా వీరే సర్పంచ్, ఎంపీటీసీగా ఎన్నికవుతున్న పరిస్థితి ఉంది. స్థానిక శాసనసభ్యుడు ధూళిపాళ్ల నరేంద్ర ఏడుపర్యాయాలు, ఆయన తండ్రి మరో రెండు పర్యాయాలు మొత్తం 9 పర్యాయాలు పోటీచేసినా మన్నవ గ్రామంలో ఎప్పుడూ సర్పంచ్, ఎంటీటీసీ కాలేకపోయారు. ఇంకా చెప్పాలంటే 2019 కంటే 2024 లో కూడా మన్నవ గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 194 ఓట్ల మెజారిటీ పెరిగింది. ఆ గ్రామం వైయస్ఆర్సీపీ ఆయువు పట్టు. అక్కడ ఫ్యాక్షన్ చిచ్చు రేపడం ద్వారా నాశనం చేయాలని ధూళిపాళ్ల నరేంద్ర ప్రయత్నం చేస్తున్నాడు.

**నియోజకవర్గంలో చిచ్చు రేపుతున్న నరేంద్ర:**

నియోజకవర్గమంతా ఈయన దౌర్జన్యాలు పెచ్చుమీరుతున్నాయి. గతంలో చింతలపూడి గ్రామంలో కూచిపూడి గాంధీ ఆత్మహత్య చేసుకుంటూ నా మరణానికి నరేంద్ర కారణమని లేఖ రాశాడు. నిడుబ్రోలు యలివర్తి నాగేశ్వరరావు హత్య కేసులో నరేంద్ర, ఆయన సోదరుడు రవికుమార్ మరో పది మంది ముద్దాయిలు కలిసి ప్రత్యక్షంగా ఆ హత్యలో పాల్గొన్నట్టు ఎఫ్ఐఆర్ కూడా నమోదు అయింది. నరేంద్ర సోదరుడుతో పాటు ఆరుగురు ముద్దాయిలు కేసు తేలకముందే విచిత్రమైన వ్యాధితో మరణించారు. అది ఏం వ్యాధో నరేంద్రకూ, పొన్నూరు పట్టణ ప్రజలకూ తెలుసు.

**ఇదీ నరేంద్ర అరాచకాల చిట్టా:**

ధూళిపాళ్ల పెట్టిన చిచ్చు వల్ల వెల్లనూరు గ్రామంలో 11 హత్యలు జరిగాయి. నాగమల్లేశ్వరరావు సోదరుడు అమరేంద్ర మీద 2016లో ఒకసారి తాజాగా 2024లో మరోసారి దాడి చేశారు. సర్పంచ్ గా ఉన్న నాగమల్లేశ్వరావు చెక్ పవర్ తీసేశారు. పంచాయితీ ఆఫీసుని దాడిలో ముద్దాయిగా ఉన్న బాబూరావు ఇంట్లో పెట్టారు. సర్పంచ్ ఇంట్లో ఊర్లో చెక్ పవర్ లేకుండా ఉంటాడు. ఇదా అంబేద్కర్ కోరుకున్న ప్రజాస్వామం, రాసిన రాజ్యాంగం. నరేంద్ర అరాచకాలు లెక్కకు మించి ఉన్నాయి. నాగమల్లేశ్వరరావుపై జరిగిన దాడిని ఇద్దరు వ్యక్తుల మధ్య గొడవ అని చిత్రీకరిస్తున్నారు. ఇటీవల చింతలపూడిలో జరిగిన మినీమహానాడులో నరేంద్ర ప్రత్యక్షంగా బాబూరావును దాడికి దిగమని రెచ్చగొట్టాడు. లెక్కకు లెక్క ఇవ్వాలని.. గీత దాటి వచ్చిన వాడిని భూస్థాపితం చేయమని ఆదేశించావు.

# షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉద్యోగాలు ఆదివాసీలకే ఉండాలి:ఆదివాసీపార్టీ

**గూడెం కొత్తవీధి, (పబ్లిక్ వ్యూ) జూలై 15** 5వ షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉద్యోగాలన్నీ ఆదివాసీలకే ఉండాలని భారత్ ఆదివాసీపార్టీ ప్రతిపాదించిదని భారత్ ఆదివాసీపార్టీ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ఒక ప్రకటనలో తెలిపారు.రాజస్థాన్ రాష్ట్రంలోని డుంగర్ పూర్ వేదికగా జరుగుతున్నా జాతీయస్థాయి ఆదివాసీ సమావేశంలో దేశంలోని వివిధ ఆదివాసీ రాజకీయ పార్టీలు,ఆదివాసీ సంఘాలు హజరైనాయని,ఆ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ నుండి హజరైన భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాలు శతశాతం స్థానిక ఆదివాసీలతో నియమించే జిఓ ఎంఎస్ నెం3 ని సుప్రీంకోర్టు రద్దు చేసిందని,ఆ జిఓ స్థానంలో షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయాలని పోరాడుతున్నామని,షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయాల్సింది గిరిజన సలహా మండలి అని,ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వం ఏర్పాటు చేసి సంవత్సరమైనా గిరిజన సలహా మండలి ఏర్పాటు చేయలేదని,ముందుగా గిరిజన సలహా మండలి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడంతో ఈ మధ్యనే గిరిజన సలహా మండలి ఏర్పాటు చేసారని,ఆదివాసీల పోరాట విజయని, త్వరలోనే గిరిజన సలహా మండలి ద్వారా షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం కూడా ఏర్పాటు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ ,షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం జాతీయస్థాయిలో కూడా ఉండాలని భారత్ ఆదివాసీపార్టీ ఎంపీ రాజ్ కుమార్ రోత్ పార్లమెంట్ లో మాట్లాడాలని భారత్ ఆదివాసీపార్టీ జాతీయ అధ్యక్షులు మోహన్ లాల్ రోత్ సూచించారు.పోలవరం నిర్వాసితులకు పునరావాసం కల్పించడంలో



కూడా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉన్నాయని,బోగస్ గిరిజన కుల ధృవీకరణ పత్రాలతో గిరిజన హక్కులు పొందుతున్న వారి పై చర్యలు తీసుకోవాలని పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లాలని కోరినట్లు రాజబాబు కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ నుండి భారత్ ఆదివాసీపార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు తెల్లం రవి ప్రసాద్,రాష్ట్ర కార్యదర్శి సరియం కన్నప్పరాజు పాల్గొన్నారు.

# అమరజీవి లోకేష్ తాను మరణిస్తూ ముగ్గురి జీవితాల ప్రాణదాత

- సత్ఫలితాలనిస్తున్న అవయవ దానం పై అవగాహన శిబిరాలు: విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు



**విశాఖపట్నం (పబ్లిక్ వ్యూ) జూలై 15 :**తాను మరణించి కూడా ముగ్గురు జీవితాల్లో చిరంజీవిలా జీవిస్తున్నాడు ఆ వ్యక్తి.. తన కుటుంబానికి తీవ్ర దుఃఖాన్ని నింపిన మరో మూడు కుటుంబాలకు మాత్రం సంతోషాన్ని పంచాడు.. ఆ కుటుంబం కూడా పెద్దను కోల్పోయిన బాధలో ఉన్నప్పటికీ వేరొక కుటుంబాల్లో నూతన వెలుగులు నింపాలని అవయవ దానం చేసేందుకు ముందుకు వచ్చి అందరి చేత అభినందనలు పొందుతున్నారు...
వివరాల్లోకి వెళితే విజయనగరం జిల్లా ఎల్ కోట సీతారాంపురంలో నివాసముంటున్న టి లోకేష్ (36) ఆదివారం సాయంత్రం ఎల్ కోట వద్ద రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర రక్తస్రావంతో విమ్స్ ఆస్పత్రిలో జాయిన్ అయ్యారు. హాస్పిటల్స్‌లో చేరిన ఆయన ను రక్షించేందుకు వైద్య బృందం తీవ్రంగా శ్రమించారు.. అయినప్పటికీ ఆయన ఆరోగ్యం క్షీణించటం తో సోమవారం బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్య బృందం ప్రకటించారు.. విమ్స్ డైరెక్టర్, జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కే రాంబాబు వారి కుటుంబ సభ్యులకు, బంధువులకు అవయవదానం గురించి అవగాహన కల్పించారు. వారు అంగీకారం తెలపటంతో ఆయన అవయవాలను స్వీకరించేందుకు అనుమతులను జారీ చేశారు.. అనంతరం బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి స్వీకరించిన కిడ్నీలు (మూత్రపిండాలు), లీవర్ ను జీవన్ దాన్ ప్రోటోకాల్ ప్రకారం సీనియార్టీ లిస్టును అనుసరించి అవయవాలను పలు ఆసుపత్రులకు కేటాయించారు. ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపినందుకు గర్వంగా ఉందని మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానిక ప్రజలు వారి కుటుంబ సభ్యులను అభినందించారు. అవయవదానానికి ప్రోత్సహించిన వైద్య బృందానికి.. ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులకు జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కే రాంబాబు అభినందనలు తెలిపారు...

విమ్స్ లో 5వ బ్రెయిన్ డెడ్ కేస్

కార్పొరేట్ ఆసుపత్రులకు సైతం సాధ్యం కాని విధంగా అతి తక్కువ కాలంలోనే ఐదు బ్రెయిన్ డెడ్ కేసులను ప్రకటించి ఎంతో మందికి పునర్జీవాన్ని విమ్స్ వైద్యులు కల్పించారు. జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గా డైరెక్టర్ గా డాక్టర్ రాంబాబు ఎంతోమంది జీవితాలకు నూతన వెలుగులు నింపడంలో కృషి చేస్తున్నారు.. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య రంగంలో విమ్స్ ఆస్పత్రి సరికొత్త చరిత్రను నమోదు చేసుకుంటుంది..

# ఇంటింటికి మంచినీరు పథకాన్ని పరిశీలించిన సర్పంచ్ సమ్మెళ వెంకట పూర్ణిమ



**హుకుంపేట (పబ్లిక్ వ్యూ) జూలై 15** హుకుంపేట మండలం హుకుంపేట పంచాయతీ దాలి గుమ్మడి గ్రామంలో 5 లక్షలు రూపాయలు తో మంజూరు అయినా జల జీవన మిషన్ పథకం ద్వారా ఇంటింటికి మంచినీటి సరఫరా చేయుట కొరకు ట్యాంక్ నిర్మాణ పనులను సర్పంచ్ సమీడ వెంకట పూర్ణిమ పరిశీలించారు. నిర్మాణంలో నాణ్యతను పాటించాలని దాలి గుమ్మడి గ్రామంలో ప్రతి ఒక్క ఇంటికి నీటి సదుపాయం అందేలా చూడాలని ఆమె కాంట్రాక్టర్ ను కోరారు. అలాగే సత్వరమే పని అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని హామీ సందర్భంగా అన్నారు.

# వంచుల పంచాయతీ చామగడ్డ గణర్మానువీధి గ్రామస్తులు జనసేనలో చేరిక





**గూడెం కొత్తవీధి, (పబ్లిక్ వ్యూ) జూలై 15** అల్లూరి సీతారామరాజు జిల్లా, జీకే వీధి మండలం వంచుల పంచాయతీకి చెందిన చామగడ్డ గణర్మానువీధి గ్రామస్థులు, గ్రామ వార్డు సభ్యులు కోపూరు కొత్తయ్య, మణుగూరు లక్ష్మణరావు తదితరులు జనసేన పార్టీలో అధికంగా చేరారు. ఈ చేరిక కార్యక్రమాన్ని పంచాయతీ అధ్యక్షులు మధు కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్,మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కొయ్యం బాలరాజు ముఖ్య అతిథులుగా హాజరై, కొత్తగా పార్టీలో చేరిన సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీలోనికి ఆహ్వానించారు.గ్రామస్థులు మాట్లాడుతూ, తమ గ్రామం రెవెన్యూ గ్రామంగా ఉన్నప్పటికీ ఇప్పటివరకు తాగునీరు, సీసీ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల్లేని స్థితిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం హయాంలో వాగ్దానాలే తప్ప ఎటువంటి అభివృద్ధి జరగలేదని వాపోయారు. "వైసీపీ ప్రభుత్వం గడప గడపకు వచ్చి ఇచ్చిన హామీలు నెరవేరలేదు. ఇప్పుడు జనసేన పార్టీ నేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, ప్రజాప్రయోజనాలే మాకు నచ్చినందున పార్టీలో చేరుతున్నాం" అని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వీర వెంకట్,కొయ్యం బాలరాజు మాట్లాడుతూ గ్రామ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు బత్తుల సిద్ధార్థ మార్క్, వంచుల పంచాయతీ ఉపాధ్యక్షుడు గుండ్ల రఘువంశీ, కార్యదర్శి పాంగి శ్రీను, సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ అరడ కోటేశ్వరరావు, బూడిద విజయకుమారి, కొయ్యం ఇమ్మానుయేల్, గడుతూరి పరమేశ్వరరావు (కోర్ కమిటీ అధ్యక్షుడు), దారకాని మోహన్(పీసా) బూడిద రామారావు, గబులంగి గణేష్ (కార్యదర్శి), అనిల్ రింతాడ (ఉపాధ్యక్షుడు), బూడిద పెద్దబ్బాయి (బీజేపీ నాయకుడు), మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ చేరికతో గ్రామ ప్రజల్లో రాజకీయ చైతన్యం పెరిగిందని, జనసేన పార్టీ గ్రామ స్థాయిలో బలపడుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

# ప్రభుత్వ ఐటిఐ చింతపల్లి లో 2వ విడత ప్రవేశాల గడువు పొడిగింపు



**చింతపల్లి, (పబ్లిక్ వ్యూ) జూలై 15 :**ప్రభుత్వ ఐటీఐ, చింతపల్లి లో 2వ విడత ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకునే గడువు 2025 జూలై 20 వరకు పొడిగించబడిందని కళాశాల ప్రిన్సిపాల్ ఎ.రమణ ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తిగల అభ్యర్థులు తక్షణం ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.దరఖాస్తు చేసిన అభ్యర్థులందరూ తప్పనిసరిగా జూలై 22, మధ్యాహ్నం 1 గంట లోపల సమీపంలోని ఏదైనా ప్రభుత్వ ఐటీఐ లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించుకోవాల్సి ఉంది. వెరిఫికేషన్ చేయని అభ్యర్థుల పేర్లు మెరిట్ లిస్టులో ఉండవు, తద్వారా వారు కౌన్సిలింగ్‌కు అనర్హులవుతారని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు.సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేసిన అభ్యర్థులు జూలై 23, ఉదయం 10 గంటలకు చింతపల్లి ప్రభుత్వ ఐటీఐ లో జరగబోయే కౌన్సిలింగ్‌కు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకువచ్చి హాజరుకావలసిందిగా సూచించారు.మరిన్ని వివరాలకు 9885549944, 7780240104. నంబర్లకు సంప్రదించవచ్చు అన్నారు.

# జెర్రెల్ల పీహెచ్‌సీని అకస్మికంగా సందర్శించిన డాక్టర్ ఎం.కిరణ్ కుమార్

క్షయ వ్యాధి నిర్ధారణ, చికిత్సపై ప్రత్యేక దృష్టి






**గూడెం కొత్తవీధి, (పబ్లిక్ వ్యూ) జూలై 15** జిల్లా ప్రోగ్రామ్ మేనేజ్మెంట్ అధికారి (నేషనల్ హెల్త్ మిషన్) మరియు జిల్లా కుష్టు వ్యాధి, ఎయిడ్స్, క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ ఎం. కిరణ్ కుమార్ మంగళవారం జర్రేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర పరిధిలోని క్షయ వ్యాధితో బాధపడుతున్న రోగులకు అందుతున్న వైద్య సేవలపై సమగ్ర సమాచారం తీసుకున్నారు.క్షయ రోగుల చికిత్స రికార్డులు, ఔషధ నిల్వలు, పంపిణీ ప్రక్రియలను తనిఖీ చేసిన డాక్టర్ కిరణ్ కుమార్, రోగులకు వైద్య అధికారి పర్యవేక్షణలోనే చికిత్స అందించాల్సిన అవసరాన్ని వివరించారు. మందుల పంపిణీ కూడా వైద్యుల ఆధ్వర్యంలోనే జరగాలని స్పష్టం చేశారు. ఫార్మసిస్ట్ మరియు ల్యాబ్ టెక్నీషియన్‌లకు ఆయన సూచిస్తూ, ప్రయోగశాలలో పరీక్షలు నిర్వహించడం, ఔషధ పంపిణీ ద్వారా రోగుల పర్యవేక్షణ జరుగాలని తెలిపారు. క్షయ రోగుల సమీప బంధువులను కూడా పరీక్షించి అవసరమైన చికిత్స కల్పించాలని పేర్కొన్నారు. అలాగే మండల టిబి యూనిట్‌కి చెందిన ఎస్.టి.ఎల్.యస్‌లు గుర్తించిన రోగులను సకాలంలో మందులు అందజేసే బాధ్యత తమపై ఉందని, ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే మండల క్షయ నియంత్రణ వైద్యాధికారికి తెలియజేయాలని సూచించారు.తదితరంగా, ప్రతి "ఫ్యామిలీ డాక్టర్ (104)" శిబిరాన్ని సందర్శించి, ఆయా గ్రామాల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌లు, ఆశా కార్యకర్తల సహకారంతో నమూనాలు సేకరించాలని ఎస్.టి.యస్‌కు ఆదేశించారు. గ్రామాల్లో క్షయ వ్యాధిగ్రస్తులను కలసి వారి ఆరోగ్య స్థితిగతులపై ఫీడ్‌బ్యాక్ తీసుకొని, ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ మణిదీప్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మురళి, జి.కె. వీధి టిబి యూనిట్‌కు చెందిన ఎస్.టి.యస్. అశోక్ కుమార్, ఎస్.టి.ఎల్.యస్. ఏ.వి.ఏ. రావు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వలజంగిలో సందర్శించిన మండల అభివృద్ధి అధికారి





- లబ్బూరు పిహెచ్సి వైద్యులచే ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు.
- 15 రోజులుగా గ్రామంలో వైద్య సేవలు అందిస్తున్నట్లు వెల్లడించిన వైద్యాధికారి.

**ముంచంగిపుట్టు, (పబ్లిక్ వ్యూ) జూలై 15** మండలంలో గల మారుమూల రంగభయాలు పంచాయితీ, వలజంగి గ్రామంలో విష జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో గ్రామంలో మండల అభివృద్ధి అధికారి వి సూర్యనారాయణ మూర్తి సందర్శించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో జ్వరాలతో బాధపడుతున్న వారిని లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ద్వారా ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్యం అందించమన్నారు. ఆదివారం మరణించిన చిన్నారి ఫీట్స్ తో మరణించిందని తల్లిదండ్రులు తెలిపినట్లు పేర్కొన్నారు. గ్రామస్తులకు వర్షాకాలం లో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించామని, ఇంటి పరిసరాలలో నీటి గుంటలలో ఫినాయిల్ క్లోరినేషన్, బ్లీచింగ్ పౌడర్ వేయడం జరిగిందన్నారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించమన్నారు. గ్రామంలో 130 మంది జనాభా కలిగి ఉన్నారని, ఎవరికి మలేరియా కేసులు నమోదు కాలేదని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉప అభివృద్ధి అధికారి చిన్నాన్న, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకం నిధులు విడుదల చేయాలి

- డబ్బుల కోసం ఎదురుచూస్తున్న జాబ్ కార్డు దారులు
- సర్పంచ్ కుందేరి రామకృష్ణ



**గూడెం కొత్త వీధి (పబ్లిక్ వ్యూ) జూలై 15** జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి హామీ పనులు చేసిన జాబ్ కార్డుదారులకు వేతనాలు చెల్లించాలని దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనులు చేసి నెలలు గడుస్తున్న లబ్ధిదారులకు వేతనాలు వేయకపోవడం బాధాకరమని, వ్యవసాయ ప్రారంభ సీజన్ కాబట్టి ప్రభుత్వం డబ్బులు జమ చేస్తే రైతులకు ఎంతో మేలుగా ఉంటుందని, నెలలు గడుస్తున్న డబ్బులు జమ కాకపోవటంతో జాబ్ కార్డు దారులు తీవ్ర నిరాశతో ఉన్నారని ఆయన అన్నారు. కావున ప్రభుత్వం స్పందించి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం వేతనాలు లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# శ్రీ శ్రీ బంగారమ్మ తల్లి పండుగ సందర్భంగా అన్న సమారాధన



**విశాఖపట్నం (పబ్లిక్ వ్యూ) జూలై 15** 13వ వార్డు పైనాపిల్ కాలనీలోగల శ్రీశ్రీ బంగారమ్మ తల్లి అమ్మవారి పండుగా సందర్భం గా గ్రామ పెద్దలు మరియు 13వ వార్డ్ వైసీపీ నాయకులు ప్రసంగి వాసు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమనీకి ముఖ్య అతిథులుగా తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు. పాల్గొన్నారు 13వ వార్డు అధ్యక్షులు సత్యాల వెంకట్. బేగం శిరీష బేత దుర్గారావు. వెంకటరెడ్డి. భాస్కర్. బంగారు రాజు. బాబురావు. 13 వ వార్డ్ వైసీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళ కార్యకర్తలు యువజన నాయకులు, సమీప ప్రాంత ప్రజలు భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కారును కిరాయికి తీసుకొని.. సుపారీ ఇచ్చి భర్తను లేపేసిన భార్య!



పబ్లిక్ వ్యూ డెస్క్: తెలంగాణలో తాజాగా చోటుచేసుకున్న ఓ దారుణం మరోసారి సంచలనం రేపుతోంది. భర్తను బలికొల్పేందుకు సొంత తమ్ముడితో కలిసి భార్య చేసిన హత్యాయత్నం, చివరకు భయంకర హత్యగా మారింది. ఇది మామూలు రోడ్డు ప్రమాదం కాదని పోలీసులు తేల్చటంతో అసలైన నిజాలు బయటపడ్డాయి. మేఘాలయలో ఇటీవల జరిగిన దారుణం ఇంకా మరవకముందే, తెలంగాణలో ఇదే తరహా ఘటన కలకలం రేపుతోంది.

**క్రైం జరిగిందిలా..**

యాదాద్రి భువనగిరి జిల్లా కాటేపల్లి గ్రామంలో సోమవారం రాత్రి ఓ రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనంపై వెళు _న్న వ్యక్తిని ఓ కారు ఢీకొనడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. బాధితుడిని స్థానికులు స్వామిగా గుర్తించారు. మొదట ఇది సాధారణ రోడ్డు ప్రమాదంగా పోలీసులు భావించి కేసు నమోదు చేశారు. కానీ కేసు దర్యాప్తులో షాకింగ్ విషయాలు బయటపడ్డాయి.

**అనుమానాలు.. విచారణ మలుపు**

స్వామి భార్య వ్యవహార శైలి పోలీసులకు అనుమానం కలిగించింది. దీంతో ఆమె ఫోన్ కాల్ రికార్డులను పరిశీలించారు. విచారణలో ఆమె ఒకే నెంబర్‌కు గంటల తరబడి మాట్లాడినట్లు బయటపడింది. ఆ నెంబర్ స్వామి భార్య ప్రియుడిదని పోలీసులు గుర్తించారు. అంతే కాకుండా ఆమె సోదరుడితో కూడా అదే సమయంలో ఎక్కువసేపు సంభాషించినట్లు రికార్డులు చెబుతున్నాయి.

**హత్యకు ప్లాన్**

స్వామికి భార్యకు ఓ వివాహేతర సంబంధం ఉందని పోలీసులు తేల్చారు. భర్తను అడ్డంకిగా భావించిన ఆమె, అతన్ని తొలగించాలని పక్కా ప్రణాళిక వేసింది. ఈ పన్నాగంలో ఆమె సోదరుడు కూడా పాలుపంచుకున్నాడు. వీరిద్దరూ కలిసి ఒక కారును కిరాయికి తీసుకుని, స్వామి ఎప్పుడూ వెళ్లే ఆ రూట్లో వేచిచూశారు. అతను వస్తుండగానే కారును రాంగ్ రూట్లో, అత్యధిక వేగంతో నడిపి ద్విచక్ర వాహనంపై ఉన్న స్వామిని ఢీకొట్టారు. ఒక్కసారి కాదు, పలుమార్లు కారును అతని మీద నడిపి అక్కడికక్కడే మృతి చెందేలా చేశారు.

**దర్యాప్తులో ముగ్గురు అరెస్ట్**

ఈ హత్యలో భార్యతోపాటు ఆమె తమ్ముడు, మరో ఇద్దరు వ్యక్తులు ప్రమేయం ఉన్నట్టు పోలీసులు నిర్ధారించారు. ప్రస్తుతం వారిని అరెస్ట్ చేసి, కేసును విచారిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం రేపుతోంది.

ఇటీవలి కాలంలో భార్యలు తమ భర్తలను హత్య చేయడం, ప్రియులతో కలిసి కుట్రలు పన్నడం వంటి సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. కుటుంబ బంధాలు, నైతిక విలువలకు తిలోదకాలు ఇస్తున్నారు. జీవితాలను చీల్చేసే విధంగా మారుతున్న వాస్తవం భయంకరం. మానవ సంబంధాలకు మర్యాద మిగలాలంటే.. శరీరానికి కాదు, మనసుకే ప్రేమ చెల్లాలి!

# ఫ్యాక్ట్ చెక్ : పేర్ని నాని, గొట్టిపాటి రవి కలిసిన ఫొటో కథ



పబ్లిక్ వ్యూ డెస్క్: ఈ సోషల్ మీడియా యుగంలో ఏది నిజమో.. ఏది అబద్ధమో తేల్చుకోవడం అంత ఈజీ కాదు. ఎవరినైనా టార్గెట్ చేయాలని అనుకుంటే చాలు ట్రోలర్లు రంగంలోకి దిగిపోతారు. అబద్ధాన్ని నిజమని నమ్మించేస్తారు. అయితే అదే సోషల్ మీడియాలో ఫ్యాక్ట్ చెక్ తో నిజాన్ని తెలుసుకోవచ్చు. కానీ, తరచూ బాధితులు తప్పుడు ప్రచారానికి బలైపోతూనే ఉంటారు. తాజాగా ఏపీ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కూడా ఇలానే బలైపోయారు. టీడీపీ సీనియర్ నేత, ఏపీ విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని కలిసి భోజనం చేస్తున్న ఫొటో ఒకటి కొద్ది రోజులుగా వైరల్ అవుతోంది. కూటమి ప్రభుత్వం, ముఖ్యంగా టీడీపీపై తీవ్ర స్థాయిల్ విరుచుకుపడుతున్న పేర్ని నాని పక్కనే గొట్టిపాటి ఉండటంపై అంతా ఆశ్చర్యపోతున్నారు. అయితే ఆ ఫొటో అసలు కథ తెలిసి అంతా అవాక్కు అవుతున్నారు. సోషల్ మీడియాలో వైరల్ గా మారిన ఫొటోపై ఫ్యాక్ట్ చెక్ లో ఆసక్తికర విషయాలు వెలుగుచూశాయి. పేర్ని, గొట్టిపాటి కలిసి ఉన్న ఫొటో చాలా పాత కాలం నాటిదని చెబుతున్నారు. 2014లో గొట్టిపాటి వైసీపీలో ఉండేవారు. గతంలో కాంగ్రెస్ లో ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన అనంతరం వైసీపీలో చేరారు. అయితే 2014లో వైసీపీ ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన మధ్యలో పార్టీ మారారు. అప్పట్లో టీడీపీలోకి మారిన 23 మంది ఎమ్మెల్యేల్లో గొట్టిపాటి కూడా ఒకరు. అయితే అంతకుముందు ఆయన వైసీపీలో చాలా యాక్టివ్ గా ఉండేవారు. అప్పటి ఫొటో ఇప్పుడు వైరల్ అవుతోందని చెబుతున్నారు. అయితే ప్రభుత్వంలో 24 మంది మంత్రులు ఉండగా, ప్రభుత్వానికి టార్గెట్ గా మారిన పేర్ని నానితో గొట్టిపాటి రవి కలిసి ఉన్న ఫొటో వెలికి తీయడం ఎందుకు? అన్న అనుమానాలపై పెద్ద చర్చ జరుగుతోంది. ప్రస్తుతం పేర్ని ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. కొద్ది రోజులుగా రాజకీయం మొత్తం ఆయనపైనే ఫోకస్ అయింది. ఈ పరిస్థితుల్లో ఆయనతో క్లోజ్ గా ఉన్న అధికార పార్టీ నేత ఫొటో బయటకు రావడంతో ఆయనను ఎవరు టార్గెట్ చేశారన్న చర్చ ఆసక్తి రేపుతోంది.

మంత్రిగా గొట్టిపాటి సైలెంటుగా తన పని తాను చేసుకుపోతున్నా, ఆయనను డిస్టర్బ్ చేయాలనే ఉద్దేశంతోనే వైసీపీ సోషల్ మీడియానే ఈ ఫొటో బయటకి తీసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రవి ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వైసీపీని బలోపేతం చేయాలంటే రవిని నైతికంగా వీక్ చేయాలని వైసీపీ ప్లాన్ చేస్తున్నట్లు ఈ ప్రచారం ద్వారా బయటపడినట్లు అనుమానిస్తున్నారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ హవా చూపినా, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో టీడీపీ నాలుగు సీట్లు గెలుచుకుంది. దీని కారణం గొట్టిపాటి రవి ప్రాబల్యమేనని ఆ పార్టీ నమ్ముతోందని అంటున్నారు. అందుకే వైసీపీ అధికారంలో ఉండగా, ఆయన ఆర్థిక మూలాలు దెబ్బతీయాలని చూసిందని, అయినా రవి తట్టుకుని నిలవడంతో ఇప్పుడు మానసికంగా ఆయనపై పైచేయి సాధించాలని ప్లాన్ చేస్తోందని అంటున్నారు.

ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న పేర్నితో గొట్టిపాటి చేతులు కలిపినట్లు ప్రచారం చేస్తే, టీడీపీ మిత్రపక్షాలకు ఆయన టార్గెట్ అవుతారని ఊహించింది. గతంలో కూడా మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే గౌతు శిరీష వంటివారు ఇలా టీడీపీ సోషల్ మీడియా ఆగ్రహాన్ని చవిచూడాల్సివచ్చిందని, ఇప్పుడు కూడా టీడీపీ సోషల్ మీడియాను రెచ్చగొట్టాలని భావించి పేర్నితో గొట్టిపాటి కలిసి ఉన్న ఫొటోను తవ్వితీశారని అంటున్నారు. దీనిద్వారా ఇటు టీడీపీ సోషల్ మీడియాను డైవర్ట్ చేయడంతోపాటు గొట్టిపాటి రవిని బద్నాం చేయొచ్చని రాజకీయ ప్రత్యర్థులు వేసిన ఎత్తుగడగా చెబుతున్నారు.

# 'డాల్లాస్ పురం' అంటే H1B, F1 కట్




పబ్లిక్ వ్యూ డెస్క్: ఏది చేసినా లిమిట్ ప్రకారం చేయాలి. ఎక్కడ వెళితే అక్కడ నిబంధనల ప్రకారం నడుచుకోవాలి. కానీ మన వాళ్లకు అత్యుత్సాహం ఎక్కువ. అమెరికా వెళ్లినా దాన్ని ఇండియాలాగా వ్యవహరిస్తామంటే కుదరదు. ఇప్పుడు ట్రంప్ పాలనలో అసలే వీలు కాదు.. మనవాళ్ల వెర్రివేషాలకు ఇప్పుడు అమెరికాలో విమర్శల వర్షం కురుస్తోంది. అమెరికాలో నివసిస్తున్న మన తెలుగు ప్రజలు కొన్ని విషయాల్లో సృష్టిస్తున్న మార్పులు, వాటి పరిణామాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. స్థానిక తెల్లవారికి ఇబ్బంది కలిగించేలా కొన్ని నగరాల పేర్లను మార్చడం, రోడ్లపై అడ్డగోలుగా వ్యవహరించడం వంటి చర్యలు ఇప్పుడు మనపైనే విమర్శలకు దారితీస్తున్నాయి. ఇటీవల ఒక తెలుగు వ్యక్తిని ఉద్దేశించి ఒక తెల్ల వ్యక్తి "మీ ఇండియాకి వెళ్ళండి" అనడం పెద్ద ఎత్తున వైరల్ అయ్యింది. దీనికి కారణం మన వాళ్ళ అతి ప్రవర్తనే కాదా?

**ఎందుకు వెళ్ళాం అమెరికాకి?**

ప్రతి తల్లిదండ్రులు లక్షల అప్పులు చేసి, పిల్లలు ఉన్నత చదువులు చదివి, మంచి ఉద్యోగం సంపాదించి, %౧దీ% వీసా ఆ తర్వాత గ్రీన్ కార్డ్, పౌరసత్వం పొందాలని కోరుకుంటారు. ఒక మంచి జీవితం కోసం, మెరుగైన భవిష్యత్తు కోసం అమెరికా వెళ్తాం. కానీ కొందరు చేసే పనులు దీనికి విరుద్ధంగా ఉంటున్నాయి.

**రీల్స్ మోజులో "డాల్లస్‌పురం"**

ఇటీవలి కాలంలో సోషల్ మీడియాలో, ముఖ్యంగా రీల్స్‌లో, డల్లాస్ నగరాన్ని "డాల్లస్‌పురం" అని పేరు పెట్టి, రోడ్ల మీద ఇష్టానుసారంగా డ్యాన్సులు చేయడం, గెంతులు వేయడం వంటివి చేస్తున్నారు. దీనిపై ఎవరైనా అభ్యంతరం చెబితే అది భారత దేశంపై దాడిగా భావించి ట్రోల్స్ చేస్తున్నారు. ఇలాంటి చర్యలు చేస్తున్నది ఎవరు? ఇది నిబంధనలను ఉల్లంఘించడం కాదా అని అక్కడి అధికారులు ప్రశ్నిస్తున్నారు.

**నిఘాలో నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాదారులు?**

త్వరలో కొత్త చట్టం తెచ్చి, ఇలా పేర్లు మారుస్తున్న నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాదారుల సోషల్ మీడియా హ్యాండిల్స్‌ను పరిశీలించి, వారికి నోటీసులు ఇస్తారని చాలా మంది అంటున్నారు. ఒక మంచి జీవితం కోసం వెళ్ళిన వాళ్ళు, ఇలాంటి వేషాలు వేయడం సరికాదని పెద్దలు కూడా చెబుతున్నారు. అమెరికా వెళ్ళింది పునుగులు, బజ్జీలు తినడం కోసమా? మంచి జీవితం కోసమా? అన్నది ప్రవాస భారతీయులు ఆలోచించాలి.

**బిర్యానీ వ్యాపారం.. మరో కోణం**

అనేకమంది బిర్యానీ కోసం డల్లాస్‌కి వెళ్తున్నారంటే అక్కడ ఎంత వ్యాపారం జరుగుతుందో ఆలోచించాలి. తినడం తప్పు కాదు, కానీ ఆ పోస్టులు పెడుతూ "డాల్లస్‌పురం" అనేది కామన్ పదంగా మారింది. తల్లిదండ్రులు లక్షల అప్పులు చేసి పంపిస్తే, వీళ్ళ వేషాలు ఏమిటని చాలా మంది అంటున్నారు. మనం చేస్తుంది తప్పు కాదా అని చాలా మంది ప్రశ్నిస్తున్నారు.

**ఇమ్మిగ్రేషన్ నిఘాలో సోషల్ మీడియా**

ఇమ్మిగ్రేషన్ అధికారులు సోషల్ మీడియా హ్యాండిల్స్‌ను నిశితంగా పరిశీలిస్తున్నారు. ఇలా ఆలోచించకుండా ఇష్టమొచ్చినట్టు టౌన్ల పేర్లు మారుస్తూ ఉంటే వారు ఏమి చేస్తారు? పెద్ద వయసు వారు కూడా ఇలాంటి విషయాలపై యువతకు అవగాహన కల్పించాలి. సమస్య వచ్చినప్పుడు మాత్రం సోషల్ మీడియాకు వచ్చి లెక్చర్లు ఇస్తారు. "మనం అలా చేస్తున్నాం, వీళ్ళు ఇలా చేస్తున్నారు" అని వాదిస్తారు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

అమెరికాలో నివసించే మన తెలుగువారు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. స్థానిక సంస్కృతి, నిబంధనలను గౌరవించాలి. సోషల్ మీడియాలో పోస్ట్ చేసే ముందు దాని పర్యవసానాల గురించి ఆలోచించాలి. మన అతి ప్రవర్తన మన భవిష్యత్తుకు ముప్పుగా మారకుండా చూసుకోవాలి.

# 2028 ఒలింపిక్స్ షెడ్యూల్.. 6 జట్లతో క్రికెట్ మ్యాచ్ ల తేదీలివిగో..



పబ్లిక్ వ్యూ డెస్క్: నాలుగేళ్లకోసారి క్రికెట్ లో, ఫుట్ బాల్ ప్రపంచ కప్ లు ఉండొచ్చు.. టెన్నిస్ లో ఏడాదికే నాలుగు గ్రాండ్ స్లామ్ లు ఉండొచ్చు.. మధ్యలో కామన్వెల్త్, ఆసియా క్రీడలు అంటూ గేమ్స్ జరగొచ్చు... కానీ, ప్రపంచ క్రీడా సంగ్రామం అంటే మాత్రం 'ఒలింపిక్సే'. ఆ స్థాయిలో ప్రపంచం అంతటినీ ఏకతాటిపైకి తెస్తాయి ఒలింపిక్స్. విశ్వ క్రీడలు అనే పదానికి సరైన అర్థం ఒలింపిక్సే.. నిరుడు పారిస్ లో ఇదే రోజుల్లో ఒలింపిక్స్ జరిగాయి. తదుపరి ఆతిథ్యం అగ్రరాజ్యం అమెరికాది. లాస్ ఏంజెలిస్ నగరంలో 2028 ఒలింపిక్స్ జరగనున్నాయి. దీనికి సంబంధించిన షెడ్యూల్ తాజాగా విడుదలైంది. ఈ ఒలింపిక్స్ ప్రత్యేకత ఏమంటే.. 128 ఏళ్ల తర్వాత క్రికెట్ మళ్లీ ప్రవేశించడం. చివరగా 1900 సంవత్సరంలో జరిగిన పారిస్ ఒలింపిక్స్ లో క్రికెట్ ను నిర్వహించారు. ఇప్పుడు పారిస్ ఒలింపిక్స్ తర్వాత.. క్రికెట్ మళ్లీ ఒలింపిక్స్ లోకి రావడం గమనార్హం. అయితే, 128 ఏళ్ల కిందట కాబట్టి అప్పట్లో మహిళల క్రికెట్ లేదు. ఇప్పుడు మాత్రం మహిళల క్రికెట్ నూ నిర్వహించనున్నారు. 2028 జూలై 14 నుంచి 30వ తేదీ వరకు ఒలింపిక్స్ జరుగుతాయి. జూలై 14-29 మధ్య టి20 ఫార్మాట్ లో క్రికెట్ మ్యాచ్ లు ఉంటాయి. ఐసీసీ పాయింట్ల పట్టికలో టాప్ లో ఉన్న జట్లతో పాటు ఆతిథ్య దేశం హెూదాలో అమెరికా జట్టు ఆడనుంది. మొత్తం ఒలింపిక్స్ అంతా ఒకే నెల (2028 జూలై)లో పూర్తి కానుండడం లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్ ప్రత్యేకత.

ఆర్చరీ పోటీలు జూలై 21-28, అథ్లెటిక్స్ 15-30, బ్యాడ్మింటన్ 15-24, బాక్సింగ్ 15-30, షూటింగ్ 15-25, వెయిట్ లిఫ్టింగ్ 25-29, టెన్నిస్ 19-28, రెజ్లింగ్ 24-30 తేదీల్లో జరుగుతాయి. 2032 ఒలింపిక్స్ కు ఆస్ట్రేలియా ఆతిథ్యం ఇవ్వనుంది. ఆ దేశంలోని బ్రిస్బేన్ నగరంలో జరిగే ఈ పోటీలు జూలై 23 నుంచి ఆగస్టు 8 వరకు నిర్వహించనున్నారు. మరోవైపు 2036 ఒలింపిక్స్ నిర్వహణకు భారత దేశం బిడ్ దాఖలు చేసింది. అహ్మదాబాద్ లో ఆతిథ్యం ఇస్తామని ప్రతిపాదించింది. బిడ్డింగ్ ప్రక్రియ పూర్తయితే ఏ దేశానికి ఆతిథ్యం దక్కనుందో తెలుస్తుంది.

# వైసీపీకి మరో బిగ్ షాక్.. ఎంపీ మిథున్ రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ



పబ్లిక్ వ్యూ డెస్క్: వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి హైకోర్టు షాకిచ్చింది. మద్యం స్కాంలో ఏ4 నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ ను కొట్టివేసింది. దీంతో మాజీ సీఎం జగన్ సన్నిహితుడైన పార్లమెంటు సభ్యుడు మిథున్ రెడ్డి భవితవ్యంపై ఆ పార్టీ నేతలు ఆందోళన వ్యక్తమవుతున్నారు. ముందస్తు బెయిల్ కోసం మిథున్ రెడ్డి గతంలోనే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సర్వోన్నత న్యాయస్థానం సూచనతో హైకోర్టును ఆశ్రయించారు. ఇప్పుడు హైకోర్టు తీర్పుతో ఆయనకు మరో ఆప్షన్ లేనట్లేనని అంటున్నారు. దీంతో మిథున్ రెడ్డి అరెస్టుకు లైన్ క్లియర్ అయినట్లేనని న్యాయవర్గాలు భావిస్తున్నాయి. ఏపీ లిక్కర్ స్కాంలో మిథున్ రెడ్డి మాస్టర్ మైండ్ గా పనిచేశారని ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఇప్పటికే ఈ కేసులో కీలక నిందితులను అరెస్టు చేసినందున మిథున్ రెడ్డిని కూడా కస్టడీలోకి తీసుకుని విచారించాల్సిన అవసరం ఉందన్న ప్రాసిక్యూషన్ వాదనకే హైకోర్టు మొగ్గు చూపింది. దీంతో మిథున్ రెడ్డి పెట్టుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. దీంతో ఆయన సుప్రీంకోర్టుకు మళ్లీ వెళ్లే పరిస్థితి కనిపిస్తోందని అంటున్నారు. ప్రస్తుతం రాజంపేట వైసీపీ ఎంపీగా ఉన్న మిథున్ రెడ్డి గత ప్రభుత్వంలో మద్యం అమ్మకాలు, కొనుగోలు, లిక్కర్ పాలసీ రూపకల్పనలో కీలక పాత్ర పోషించారని ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఆయన డైరెక్షన్ లోనే మిగిలిన నిందితులు నడుచుకున్నారని, ఏ డిస్టలరీకి మద్యం కొనుగోలు ఆర్డర్ ఇవ్వాలి? ఏ డిస్టలరీ నుంచి ఎంత కమీషన్ తీసుకోవాలి? ఎక్కడకు పంపాలి? ఎవరికి అప్పగించాలి అన్నది మిథున్ రెడ్డి డిసైడ్ చేసేవారని సిట్ ఆరోపిస్తోంది. దీనిపై గతంలోనే రెండుసార్లు మిథున్ రెడ్డిని విచారించింది. అయితే తనను అరెస్టు చేసే అవకాశం ఉందని, తన తండ్రి ఆరోగ్యం సరిగా లేదని కారణం చూపుతూ మిథున్ రెడ్డి గతంలో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో సుప్రీం కలగజేసుకుని మిథున్ రెడ్డి అరెస్టు కాకుండా రక్షణ కల్పించింది. గత ఏప్రిల్ నుంచి ఆయన అరెస్టు నుంచి రక్షణ పొందగా, గత నెలలో హైకోర్టులో ముందస్తు బెయిల్ వేసుకోవాలని సుప్రీం సూచించింది. అంతేకాకుండా అరెస్టు కాకుండా కల్పించిన రక్షణను తొలగించింది. కానీ, మిథున్ రెడ్డి అరెస్టు విషయంలో సిట్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఎంపీ బెయిల్ పిటిషన్ పై పలుమార్లు విచారణ జరిపిన హైకోర్టు ఎట్టకేలకు తీర్పు వెలువరించింది. ముందస్తు బెయిల్ పిటిషన్ ను కొట్టివేసింది. దీంతో ఆయన అరెస్టుకు మార్గం సుగమం అయిందని అంటున్నారు. ఇప్పటికే ఈ కేసులో వైసీపీకి చెందిన పలువురు నేతలు అరెస్టు అయిన విషయం తెలిసిందే. ఇందులో మాజీ సీఎం జగన్ కు అత్యంత సన్నిహితులైన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ ధనుంజయరెడ్డి, మాజీ ఓఎస్డీ కృష్ణమనోహర్రెడ్డి, రాజ్ కేసిరెడ్డి వంటివారు ఉన్నారు.

# నిఫా వైరస్ సోకిన వారు ఈ జాగ్రత్తలు పాటించాల్సిందే.. ఇద్దరి మరణంతో హై అలెర్ట్

పబ్లిక్ వ్యూ డెస్క్: భారత్ లో నిఫా వైరస్ కలకలం రేపుతుంది. కేరళలో ఈ వైరస్ సోకి ఇప్పటి వరకూ ఇద్దరు మరణించారు. దీంతో కేరళ ప్రభుత్వం అప్రమత్తమయింది. మలప్పురం చెందిన ఒక వ్యక్తి, పాకల్కాడ్ జిల్లాలో మరొక వ్యక్తి నిఫా వైరస్ తో మరణించారు. ఈ నెల 12వ తేదీన పాలక్కాడ్ జిల్లాలో మరణించిన వ్యక్తికి నిఫా వైరస్ సోకినట్లు మంజేరి మెడికల్ కళాశాలలో జరిపిన పరీక్షల్లో నిర్ధారణ అయిందనిమంత్రి వీణా జార్జి తెలిపారు. అయితే ఈ వ్యక్తితో కాంట్రాక్టు అయిన వ్యక్తులను గుర్తించి వారికి కూడా వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నాయి.

**కాంట్రాక్టు అయిన వ్యక్తి నుంచి...**

మొత్తం దాదాపు యాభై మంది వరకూ ఆ వ్యక్తితో కాంట్రాక్టు అయినట్లు ప్రభుత్వం గుర్తించింది. వీరిందరికీ ఐసొలేషన్ లో ఉంచి వైద్య పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది. మరణించిన వ్యక్తి మొబైల్ డేటా ఆధారంగా కాంట్రాక్ట్ అయిన వారి వివరాలను సేకరించామని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. వారి కుటుంబ సభ్యులతో పాటు సన్నిహితులు కూడా ఇందులో ఉండటంతో వారందరి రక్త నమూనాలను సేకరించడమే కాకుండా, వారు మరెవ్వరితో కాంట్రాక్టు కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. వారందరినీ ఐసొలేషన్ కు తరలించాలని నిర్ణయించింది.

**ప్రత్యేక బృందాలను నియమించి...**

నిఫా వైరస్ మరణాలు రెండింటికి చేరడంతో కేరళ ప్రభుత్వం జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించే పనిలో పడింది కేంద్ర ప్రభుత్వం. సాధారణ జ్వరమా? వైరల్ ఫీవరా? లేక మరైదైనా ఇన్ఫెక్షనా? అన్న కోణంలో విచారణ జరుపుతున్నారు. ఆరోగ్య శాఖకు చెందిన ప్రత్యేక బృందాలను నియమించి ఇంటింటికీ తిరిగి జ్వరపీడితులను గుర్తించేపనిలో ఉన్నారు. పాలక్కాడ్, మలప్పురం జిల్లాల్లో ఈ వైరస్ మరణాలున్నందున అక్కడ మాత్రం మరింత అప్రమత్తం చేశారు. ప్రజలు ఖచ్చితంగా బయటకు వస్తే మాస్క్ లు ధరించాల్సిందేనని, భౌతికదూరం పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేరళ ప్రభుత్వం ఆ జిల్లాల ప్రజలను అప్రమత్తం చేసింది. అనవసరంగా ఆసుపత్రుల వద్దకు కూడా రావద్దని తెలిపింది.

**ఆరు జిల్లాల్లో హెచ్చరికలు...**

కేరళలోని ఆరు జిల్లాలకు ఈ హెచ్చరికలు జారీ చేశారు. ఆసుపత్రికివచ్చినా, బయటకు వెళ్లినా ఈ జిల్లాకు చెందిన వారు ఖచ్చితంగా మాస్క్ లు ధరించి ఉండాలని కోరారు. తీవ్రమైన జ్వరం రావడంతో పాటు దగ్గు, జలుబు వంటి లక్షణాలు ఉంటే పరీక్షలు చేయించుకోవాలని సూచించింది.

# శుభాంశు శుక్లా భూమికి తిరిగొచ్చాడు..



పబ్లిక్ వ్యూ డెస్క్: భారత యువ వ్యోమగామి శుభాంశు శుక్లా తన అంతరిక్ష యాత్రను విజయవంతంగా ముగించి భూమికి సురక్షితంగా తిరిగివచ్చాడు. ఈ వార్త దేశవ్యాప్తంగా హర్షం వ్యక్తం అవుతోంది. శుభాంశు ల్యాండింగ్‌ను లక్నోలో ఉన్న ఆయన తల్లిదండ్రులు ప్రత్యక్షంగా వీక్షించారు. ల్యాండింగ్ సక్సెస్ అయిన క్షణంలో వారి ఆనందానికి అవధులు లేకపోయాయి. కుటుంబ సభ్యులంతా ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు. ఈ దృశ్యాలు వైరల్ అవుతున్నాయి.

**అంతరిక్షంలో 18 రోజులు**

శుభాంశు శుక్లా అమెరికాలో నిర్వహించిన ఓ ప్రయోగాత్మక అంతరిక్ష మిషన్‌లో భాగంగా ఇతర అంతర్జాతీయ వ్యోమగాములతో కలిసి మొత్తం 18 రోజులపాటు అంతరిక్షంలో గడిపారు. ఈ ప్రయాణంలో ఆయన అనేక కీలక శాస్త్రీయ పరిశోధనల్లో పాలుపంచుకున్నారు. అంతరిక్షంలో గడిపిన అనుభవం, మానవ శరీరంపై అంతరిక్ష ప్రయాణ ప్రభావాలు, పరిసరాల్లో ఉన్న సూక్ష్మ జీవుల అధ్యయనాలు వంటి అంశాలపై శుభాంశు కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. ఆయన పరిశోధనలు భవిష్యత్తు అంతరిక్ష ప్రయోగాలకు ఎంతో ఉపయోగపడతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**తల్లిదండ్రుల ఆనందం**

అంతరిక్షానికి వెళ్లే సమయంలో శుభాంశు తల్లిదండ్రులు మిగిలిన భారతీయుల మాదిరిగానే గర్వంతో పాటు కాస్త ఆందోళనతో కూడిన భావోద్వేగాలను వ్యక్తం చేశారు. తమ బిడ్డ అంతరిక్షంలో ఉన్నంత కాలం వారి గుండెలు ముకు బిగించుకున్నట్లే ఉన్నాయని వారు తెలిపారు. అయితే శుభంగా భూమికి తిరిగొచ్చిన సందర్భంగా వారి కళ్లలో ఆనందభాష్పాలు కనిపించాయి. ఇది ప్రతి తల్లిదండ్రులకూ గర్వకారణమైన క్షణం.

**భారత ప్రగతికి నిదర్శనం**

శుభాంశు శుక్లా వంటి యువత అంతరిక్ష పరిశోధనల వైపు అడుగులు వేయడం భారత విజ్ఞానపరమైన ప్రగతికి నిదర్శనంగా భావించవచ్చు. ఆయన సాధించిన ఈ విజయంతో యావత్ దేశం గర్వపడుతోంది. భవిష్యత్తులో మరిన్ని శాస్త్రీయ విజయాలను సాధించాలని శుభాంశుకు ఎంతో మంది శుభాకాంక్షలు తెలుపుతున్నారు. భారత యువతకు ఆయన స్ఫూర్తిగా నిలుస్తారని ఆశిద్దాం.

# కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఫైర్.. ఈ సారి బలైపోయిందో ఎవరో తెలుసా?



పబ్లిక్ వ్యూ డెస్క్: రాష్ట్రంలో ఫైర్ బ్రాండ్ ఎమ్మెల్యేల్లో ముందుండే పేరు రెడ్డప్పగారి మాధవీరెడ్డి. కడప ఎమ్మెల్యే అయిన మాధవీరెడ్డి ప్రభుత్వ విప్ గా కూడా బాధ్యతలు నెరవేరుస్తున్నారు. ఎమ్మెల్యేగా తొలిసారి గెలిచినా దూకుడుగా రాజకీయాలు చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు ఎమ్మెల్యే మాధవీరెడ్డి. మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశాల్లో వేదికపై తనకు కుర్చీ వేయాలని పట్టుబట్టి మరీ సాధించిన ఎమ్మెల్యే.. ఇతర వ్యవహారాల్లోనూ అంతే దూకుడుగా పనిచేస్తుంటారు. తాజాగా వార్డు సచివాలయ ఉద్యోగిపై ఆమె కన్నెర్రజేశారు. వందల మంది సమక్షంలో ఉద్యోగికి వార్నింగ్ ఇస్తున్న వీడియో వైరల్ గా మారింది.

'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా కడప నగరంలో పర్యటిస్తున్న మాధవీరెడ్డికి రేషన్ కార్డుల సమస్యపై కొందరు మహిళలు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మాధవీరెడ్డి పక్కనే ఉన్న సచివాలయ ఉద్యోగిని ప్రశ్నించారు. దీనికి ఆయన వైసీపీ కార్పొరేటర్ ను అడగాలని చెప్పడంతో ఎమ్మెల్యే మాధవిరెడ్డికి చిర్రెత్తుకొచ్చిందని చెబుతున్నారు. ఓ ప్రభుత్వ ఉద్యోగి తన దృష్టికి వచ్చే సమస్యపై కార్పొరేటర్ ను అడగమనడం ఏంటని ఆశ్చర్యంతోపాటు ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే.. కార్పొరేటర్ కు బ్రోకర్ గా పనిచేస్తున్నావా? అంటూ ఉద్యోగిని నిలదీశారు. ప్రభుత్వం వద్ద జీతం తీసుకుంటూ బ్రోకర్ పనులు చేయొద్దు అంటూ మందలించారు. అయితే ఓ ఉద్యోగిని ఎమ్మెల్యే 'బ్రోకర్' అనడంపై విపక్షం మండిపడుతోంది. ఉద్యోగులను పట్టుకుని తిడతారా? అంటూ నిలదీస్తోంది.

ఈ విషయమై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం ఎలా ఉన్నా, సచివాలయ ఉద్యోగిపై మాధవీరెడ్డి రియాక్షన్ చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యేగా గెలిచిన నుంచి ఆమె లేడీ సివంగిలా పనిచేస్తున్నారని టీడీపీ నేతలు ప్రశంసిస్తున్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్మోహనరెడ్డి సొంత జిల్లాలో టీడీపీ తరపున ఆమె చేస్తున్న పోరాటంపై ఆ పార్టీ సోషల్ మీడియా నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికల సమయంలో గన్నవరంలో మాజీ ఎమ్మెల్యే వంశీతో వివాదానికి దిగిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ప్రాంతం ఏదైనా పార్టీ తరఫున మాధవీరెడ్డి ఎలాంటి భయం లేకుండా పోరాటం చేయడం విశేషంగా చెబుతున్నారు. ఇక తాజా వివాదంలో వైసీపీ విమర్శలను మాధవీరెడ్డి ఎలా అధిగమిస్తారో చూడాల్సివుంది.

# బోయింగ్ ఇంధన స్విచ్‌లపై ముందే హెచ్చరికలు




పబ్లిక్ వ్యూ డెస్క్:అహ్మదాబాద్ విమాన ప్రమాదం నేపథ్యంలో బోయింగ్ విమానాల్లోని ఇంధన స్విచ్‌లపై తీవ్ర చర్చ మొదలైంది. ఇటీవల వెలువడిన ప్రాథమిక దర్యాప్తు నివేదిక ప్రకారం.. జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలిపోయింది. ఈ ప్రమాదానికి ప్రధాన కారణం రెండు ఇంజిన్లకు ఒక్కసారిగా ఇంధన సరఫరా ఆగిపోవడమేనని అధికారులు వెల్లడించారు.ఈ ఘటనతో బోయింగ్ విమానాల్లోని ఇంధన స్విచ్‌లపై అనుమానాలు మరింత బలపడ్డాయి. ఇదే సమయంలో యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన పౌర విమానయాన అథారిటీ ఇచ్చిన పాత హెచ్చరికలు వెలుగులోకి రావడం కలకలం రేపుతోంది. మే 15న అంటే అహ్మదాబాద్ ప్రమాదానికి దాదాపు నలభై రోజుల ముందు.. బ్రిటన్ సీఏఏ బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్‌తో పాటు ఐదు రకాల బోయింగ్ విమానాల్లోని ఇంధన షట్‌ఆఫ్ వాల్వ్ యాక్టువేటర్లపై భద్రతా నోటీసును జారీ చేసింది.అంతేకాకుండా, అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (%ఖీూూ%) విడుదల చేసిన ఎయిర్‌వర్తినెస్ డైరెక్టివ్ లోనూ ఇదే అంశంపై స్పష్టమైన హెచ్చరికలు ఉన్నాయి. దీనిని అనుసరించి ఆయా విమానాల్లో ఇంధన షట్‌ఆఫ్ వాల్వ్‌లను నిత్యం తనిఖీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ ముందస్తు హెచ్చరికలు ఉన్నప్పటికీ ప్రమాదం జరగడం ఆందోళన కలిగిస్తోంది.

ఈ పరిణామాలపై భారత డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (%ఱ+జూ%) కూడా స్పందించింది. దేశీయ ఎయిర్‌లైన్స్ వద్ద ఉన్న బోయింగ్ 787, 737 మోడళ్ల విమానాల్లో ఇంధన స్విచ్‌ల లాకింగ్ వ్యవస్థలను పర్యవేక్షించాలని, పూర్తిస్థాయిలో తనిఖీలు జరిపి సంబంధిత నివేదికలను డీజీసీఏకు సమర్పించాలని ఆదేశించింది.ఈ ఘటనతో బోయింగ్ విమానాల భద్రతపై ప్రపంచవ్యాప్తంగా విమర్శలు మొదలయ్యాయి. అంతర్జాతీయ విమానయాన రంగం లోపాలను పట్టించుకొని తగిన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను ఈ ప్రమాదం మరోసారి స్పష్టం చేస్తోంది. ప్రయాణికుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఈ దుర్ఘటన గుర్తుచేస్తుంది.

# స్టోర్ లో దొంగతనం.. భారతీయురాలి అరెస్ట్.. అమెరికాలో ఇదో గుణపాఠం



పబ్లిక్ వ్యూ డెస్క్: అమెరికా ఇలినాయ్‌లోని మెక్‌హెన్రీ కౌంటీలో జరిగిన ఒక సంఘటన భారతీయులకు... ముఖ్యంగా అమెరికా వెళ్లే వారికి తీవ్ర హెచ్చరికగా నిలుస్తోంది. షాపింగ్ కోసం వచ్చిన ఒక మధ్యవయస్కురాలైన భారతీయ మహిళ అవ్లానీ జిమిషా.. టార్గెట్ స్టోర్‌లో సుమారు రూ. 1,08,000 (%వి%1,300) విలువైన వస్తువులను దొంగిలించడానికి ప్రయత్నించి అరెస్టయ్యారు. ఈ ఘటన అమెరికాలో చిన్న నేరంగా భావించబడే దుకాణాల దొంగతనం ఎంత తీవ్రమైన పరిణామాలను కలిగిస్తుందో స్పష్టం చేస్తోంది.

టార్గెట్ స్టోర్ భద్రతా సిబ్బంది జిమిషాను ఏడు గంటలకు పైగా అనుమానాస్పదంగా గమనించారు. ఆమె షాపింగ్ చేస్తున్న తీరుపై అనుమానం రావడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అరగంటలోపే ఒక మహిళా పోలీసు అధికారిణితో సహా ముగ్గురు పోలీసులు అక్కడికి చేరుకున్నారు. దాదాపు నాలుగు గంటల పాటు జిమిషాను విచారించారు.విచారణ సమయంలో జిమిషా పదేపదే క్షమాపణలు చెబుతూ, తన వద్ద డబ్బు ఉందని, కొనుగోలు మొత్తాన్ని వెంటనే చెల్లిస్తానని వేడుకుందని స్థానిక మీడియా తెలిపింది. అయితే పోలీసులు, ముఖ్యంగా మహిళా పోలీసు అధికారిణి ఆమె మాటలకు కించిత్ కూడా సానుభూతి చూపలేదు. ఒక దశలో ఆ అధికారిణి "మీ దేశంలో కూడా ఇలా దొంగతనాలు చేస్తారా?" అని ఘాటుగా ప్రశ్నించినట్లు సమాచారం. చివరికి, జిమిషాను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి, చట్టపరమైన కేసు నమోదు చేశారు.

**ఒక్క దొంగతనమే... జీవితకాల నింద**

అమెరికాలో దుకాణాల దొంగతనాన్ని కేవలం చిన్న పొరపాటుగా చూడరు. ఇది ఒక తీవ్రమైన నేరం. ఈ నేరం నమోదైన తర్వాత అది జీవితాంతం మీపై మచ్చగా మిగిలిపోతుంది. మీరు క్షమించమని అడిగినా, డబ్బు చెల్లిస్తానని చెప్పినా అది చట్టపరమైన ప్రక్రియను ఆపదు.

**ఈ సంఘటన నుంచి భారతీయులు నేర్చుకోవాల్సిన గుణపాఠాలు:**

నేర రికార్డులు భవిష్యత్తులో వీసా పొందడంలో లేదా ఇమ్మిగ్రేషన్ స్టేటస్‌ను కొనసాగించడంలో తీవ్రమైన సమస్యలను సృష్టిస్తాయి. మీ పాస్‌పోర్ట్‌పై నేర చరిత్ర నమోదు కావచ్చు, ఇది అంతర్జాతీయ ప్రయాణాలపై ప్రభావం చూపుతుంది. వ్యక్తిగతంగా, సామాజికంగా తీవ్ర అవమానం ఎదుర్కోవాల్సి వస్తుంది. మీ ఒక్కరి చర్య దేశానికి కూడా అప్రతిష్టను తీసుకువస్తుంది.

**భారతీయులకు హెచ్చరిక:**

అమెరికాలో ఉన్నప్పుడు అక్కడి చట్టాలను గౌరవించడం అత్యవసరం. చిన్న తప్పిదంగా కనిపించేది కూడా అక్కడ తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది. నిజాయితీగా జీవించడమే గౌరవప్రదం, అవమానాన్ని కొనితెచ్చుకోవడం కాదు.

# నిమిషా ప్రియా ఉరిశిక్ష వాయిదా విషయంలో 'బ్లడ్ మనీ' పాత్ర ఏంటి..?



పబ్లిక్ వ్యూ డెస్క్:కేరళకు చెందిన నిమిషా ప్రియాకు యెమెన్ లో ఉరిశిక్ష పడింది. ఆ దేశస్తుడిని హత్య చేసిన కారణంగా అక్కడి కోర్టు ఆమెకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును జూలై 16, 2025న అమలు చేసేందుకు అన్ని సన్నాహాలు చేశారు. కానీ చివరి నిమిషంలో ఆమె ఉరిశిక్ష వాయిదా వేసినట్లు అక్కడి ప్రభుత్వం భారత్ కు సమాచారం ఇచ్చింది. ఇందులో 'బ్లడ్ మనీ' కీలక పాత్ర ఉంటుందని వాదనలు వినిపిస్తున్నాయి. చివరి నిమిషంలో ఉరిశిక్ష వాయిదా పడడం చాలా అరుదుగా సంభవిస్తుంది. అసలు ఏంటి ఈ 'బ్లడ్ మనీ' ఇది ఎలా చెల్లిస్తారు. ఇది చెల్లిస్తే శిక్షల నుంచి బయటపడవచ్చా చూద్దాం..

**బ్లడ్ మనీ అంటే..**

క్షమాపణకు బదులుగా బాధిత వ్యక్తి కుటుంబానికి చెల్లించే పరిహారమే 'బ్లడ్ మనీ'. ఖురాన్ లో దీని గురించి ప్రస్తావన ఉంది. 'ఇస్లాంను నమ్మే వ్యక్తిని హత్య చేస్తే మరణించని కుటుంబానికి బ్లడ్ మనీ ఇవ్వాలి. ఒక వేళ బ్లడ్ మనీని భరించలేకపోయిన వారు వరుసగా రెండు నెలలు ఉపవాసం ఉండాలి' అని ఉంది. షరియా చట్టంలో దీన్ని తీసుకువచ్చాయి కొన్ని దేశాలు. ముఖ్యంగా యెమెన్, సౌదీ అరేరబియా, ఇరాన్, పాకిస్తాన్ తో సహా కొన్ని ఇస్లామిక్ దేశాలు బ్లడ్ మనీని చట్టంగా చేశాయి. అంటే ఒక వ్యక్తి నేరం చేస్తే ఆ నేరం వలన బాధపడిన వారు, వారి కుటుంబ సభ్యులు కొంత మేర డబ్బును డిమాండ్ చేయవచ్చు. దీన్నే 'బ్లడ్ మనీ' అంటారు. షరియా చట్టం ప్రకారం బ్లడ్ మనీకి తలాల్ అబ్దో మెహదీ కుటుంబం అంగీకరిస్తే ఉరిశిక్ష నుంచి తప్పించుకోవచ్చు. ప్రభుత్వం నుంచి క్షమాభిక్ష కూడా దొరుకుతుంది. బ్లడ్ బనీ అనేది క్రీస్తు శకం, ఏడో శతాబ్దం నుంచి వస్తుంది. ప్రధానంగా హింసకు గురయ్యే వారు దీని ద్వారా ఉప శమనం పొందుతారు. ఏడో శతాబ్దం ఒంటెలు, జంతువులు, బంగారం లాంటివి బ్లడ్ మనీ కింద తీసుకునేవారు. కానీ ఇప్పుడు డబ్బులు తీసుకుంటున్నారు.

**ఇప్పటి వరకు బ్లడ్ మనీ కేసులు**

2017లో కేరళకు చెందిన ఏఎస్ శంకర్ నారాయణన్ తన ఇంట్లో ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తున్న (బంగ్లాదేశ్ కు చెందిన) కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే యూఏఈ జైలులో 8 సంవత్సరాలు గడిపాడు. 2 లక్షల దిరామ్స్ (రూ. 47 లక్షలు) చెల్లించాలని అదేశాలు వచ్చాయి. కానీ అతని వద్ద అంత డబ్బు లేదు. దీంతో ఒక వార్తా పత్రికలో ఆయన దీన స్థితిని ప్రచురించడంతో విరాళాలు పెరిగాయి. దీనికి తోడు ఓమిరేట్స్ ఇస్లామిక్ బ్యాంక్ కొంత డబ్బు ఇవ్వడంతో బయటపడ్డాడు.

2017లోనే సౌదీలో అక్కడి వ్యక్తిని తెలంగాణ వాసి లింబాద్రి హత్య చేసిన ఘటనలో ఉరిశిక్ష పడింది. పదేళ్లు జైలులో ఉన్న తర్వాత స్థానిక వ్యాపార వేత్త సాయంతో తెలంగాణ రాజకీయ నాయకురాలు కవిత జోక్యంతో లింబాద్రి ఇంటికి వచ్చాడు.

2014లో కూడా ముగ్గురు భారతీయులు, ఒక సౌదీ వ్యక్తి కలిసి బిజినెస్ చేయగా.. వారి మధ్య వచ్చిన విభేదాలతో ముగ్గురు భారతీయలు సౌదీ వ్యక్తిని హత్య చేశారు. నిందితులైన ముగ్గురికి అక్కడి కోర్టు మరణ శిక్ష విధించింది. ఇందులో ఒక వ్యాపార వేత్త బ్లడ్ మనీ కింద రూ. 1.5 కోట్లు చెల్లించడంతో ముగ్గురు విడుదలయ్యారు.రియాద్ లో తన యజమాని మైనర్ కొడుకు ప్రమాదవశాత్తు హత్య చేసినట్లు రుజువు కావడంతో కేరళకు చెందిన అబ్దుల్ రహీమ్ కు కోర్టు ఉరి శిక్ష విధించింది. బాలుడి కుటుంబం రూ. 34 కోట్ల దియా (బ్లడ్ మనీ) చెల్లించడంతో మరణశిక్ష నుంచి తప్పించుకున్నాడు. మళయాలీ సమాజం విరాళంగా ఈ మొత్తాన్ని సేకరించింది. ఉరిశిక్షను తొలగించి 20 ఏళ్ల శిక్ష విధించారు. ఇందులో ఇప్పటికే అనుభవిస్తున్న కారాగార కాలం పరిగణలోకి తీసుకుంటే డిసెంబర్, 2026లో అబ్దుల్ రహీమ్ విడుదల కానున్నాడు.

# ఏడాదిలో వచ్చిన మేడే కాల్స్ ఇవే.. అన్నింటినీ సేఫ్ ల్యాండ్ చేసిన పైలట్లు..



పబ్లిక్ వ్యూ డెస్క్: గత నెల జూన్ 12న ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787-8 వీటీ-ఎన్‌బీ టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లో కూలిపోయింది. అహ్మదాబాద్ లోని బీజే మెడికల్ కాలేజ్ హాస్టల్ పై కూప్ప కూలింది. ఈ ప్రమాదంలో ఫ్లయిన్ లో ఉన్న 12 మంది సిబ్బంది 242 మంది ప్రయాణికుల్లో ఒక్కరు మాత్రమే బతికి బయటపడ్డారు. ఇక హాస్టల్ కు చెందిన 29 మంది కూడా మరణించారు. అందరూ అగ్నికి ఆహుతయ్యారు. ఈ ఘటన మొత్తం దేశాన్ని కుదిపివేసింది. డీఎన్ఏ పరీక్షలు నిర్వహించి సగం కాలిన మృతదేహాలను అప్పగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ప్రమాదం భారత విమానాయాన చరిత్రలో మాయని మచ్చగా మిగిలిపోతుంది. ఇది ఉగ్రదాడి అని కొందరంటే.. మానవ తప్పిదం అని మరికొందరు.. లేదు లేదు టెక్నికల్ ఎర్రర్ అని ఇంకొందరు అన్నారు. ఏది ఏమైనా 253 మంది బతికి రాలేరు కదా.. కన్న వారి కట్టుకున్న వారికి జీవితకాలం కన్నీరే కదా..

మానవ రవాణా వ్యవస్థల్లో వాయు వ్యవస్థ అత్యంత కీలకమైంది. తక్కువ సమయంలో ఎక్కువ దూరం ప్రయాణించాలంటే ఇదొక్కటే మార్గం బినా మరోటి లేదు. అందుకే ఎక్కువ మంది దీన్నే ఆశ్రయిస్తుంటారు. దాదాపు విమానయానంలో ప్రమాదాలు తక్కువగానే జరిగాయి. కానీ ప్రమాదం జరిగినప్పుడల్లా వందల్లో ప్రాణాలు గాల్లోనే కలిసిపోతున్నారు. ఒక్కోసారి ఒక్కో ఫ్లయిట్ ఎక్కడ మిస్ అయ్యిందో కూడా తెలియకుండా మిస్టరీగా మిగిలిపోతుంది. విమాన ప్రమాదాలను తగ్గించేందుకు చాలా వరకు సైంటిస్టులు ప్రయత్నాలు చేస్తున్నారు. సాధ్యం అయినంత వరకు తగ్గిస్తూనే వస్తున్నారు. ఒక్కోసారి హ్యూమన్ ఎర్రర్, మరోసారి టెక్నికల్ ఎర్రర్ తో ప్రమాదాలు జరుగుతున్నాయి.

ఇటీవల జరిగిన 787-8 విమానానికి సంబంధించి బ్లాక్ బాక్స్ ను పరిశీలించిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కొన్ని విషయాలను వెల్లడించింది. 2024, జనవరి 1 నుంచి 2025, మే 31 వరకు విమాన, నౌకాయానికి సంబంధించి 11 మేడే కాల్స్ నమోదైతే అందులో దాదాపుగా అన్ని పైలట్ల చాకచక్యంతో తప్పాయని పేర్కొంది. చాలా వరకు సమస్యలను పైలట్లే పరిష్కరిస్తారని అర్థం అయ్యింది. మరి ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8కు సంబంధించి ఏం జరిగి ఉంటుంది. క్లుప్తంగా చెప్పుకంటే ఎయిర్ ఇండియా విమాన సర్వీసుల్లో కొన్ని లోపాలు ఉన్నట్లు డీజీసీఏ వెల్లడించింది.

**200కు పైగా ప్రాణాలను పొట్టన పెట్టుకున్న స్విచ్..**

బోయింగ్ విమానాలను నడిపే పైలెట్లు చాలా వరకు సీనియర్లు అయ్యుంటారు. ఎక్కువ కిలో మీటర్లు ఫ్లయింగ్ చేసిన వారినే వీటిని నడిపేందుకు ఆయా సంస్థలు ఎన్నుకుంటాయి. ఈ విమానం నడిపిన పైలట్ కు కూడా చాలా అనుభవం ఉంది. కాక్ పిట్ లో కూడా వీరి మధ్య సంభాషణలు జరిగినట్లు రికార్డు అయ్యింది. 787-8 బోయింగ్ విమానంలో ఇంజిన్లకు ఇంధనం సరఫరా చేసే స్విచ్ కటాఫ్ (బంద్)లో ఉన్నట్లు ఒక పైలట్ గుర్తించాడు. ఇది టేకాఫ్ అయిన క్షణాల్లో గుర్తించి మరో పైలట్ ను ప్రశ్నించాడు. తాను చేయలేదని కో పైలట్ చెప్పాడు. వెంటనే ఆన్ చేసినా ఫలితం లేకుండా పోయింది. ఇంజిన్ ఆగి ఆగి స్టార్ట్ కావడంతో వేగం అందుకోలేక కుప్పకూలింది. సాధారణంగా ఈ స్విచ్ అంత తేలికగా కటాఫ్ కాదని టెక్నీషియన్స్ చెప్తున్నారు. కానీ ఈ ప్రమాదంలో హ్యూమన్ ఎర్రరా.. లేదంటే టెక్నికల్ ఎర్రరా అనేది ఇంకా స్పష్టతరాలేదు.

# టాలీవుడ్ లో దీపిక-ప్రియాంక మధ్య పోటీ!

హీరోయిన్ల మధ్య పోటీ అన్నది సహజం. ఒకరి అవకాశాలు మరొకరు తన్నుకుపోతుంటారు. కొన్ని అవకాశాల కోసం టార్గెట్ గా బిహైండ్ రాజకీయం చేస్తుంటారు. ఈ రకమైన పోటీ స్టార్ హీరోయిన్ల మధ్య ఎక్కువగా కనిపిస్తుంటుంది. భవిష్యత్ లో ఇలాంటి పోటీ దీపికా పదుకొణే-ప్రియాంక చోప్రా మధ్య కూడా తప్పేలా లేదు. అందులోనూ ఇద్దరు టాలీవుడ్ లో ఈ పోటీ పడే అవకాశం కనిపిస్తుంది. 'కల్కి' తో దీపికా పదుకొణే టాలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. ఈ సినిమా హిట్ తో పాన్ ఇండియాలో ఫేమస్ అయింది. బాలీవుడ్ సినిమా కంటే ఓ తెలుగు సినిమాతోనే దేశి విదేశాల్లో ఎక్కువ గుర్తింపు దక్కింది. ఈ నేపథ్యంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ చిత్రం కోసం హీరోయిన్ గా ఎంపిక చేసారు. అమ్మడు ఇందులో బన్నీ సరసన నటిస్తుం ది. ఈ సినిమా తర్వాత దీపిక పాన్ ఇండియా రేంజ్ అంతకంతకు రెట్టింపు అవుతుంది.





కృతి శెట్టి యొక్క కూల్ క్లిక్ హృదయాలను ద్రవింపజేస్తుంది

అటు గ్లోబల్ స్టార్ గా నీరాజనాలు అందుకుంటోన్న ప్రియాంక చోప్రా బాలీవుడ్ సినిమాలను సైతం కాదని టాలీవుడ్ లో ఎస్ఎస్ఎంబీ 29 తో లాంచ్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఎంతో మంది భామల పేర్లను పరిశీలించిన అనంతరం ప్రియాంక లాక్ అయింది. ఈ ప్రాజెక్ట్ ను ఆమె అంగీకరించడం కూడా గొప్ప విషయమే. హాలీవుడ్ లో ప్రియాంక చోప్రా ఎంతో బిజీ నటి. వందల కోట్ల రూపాయలు పారితోషికంగా తీసుకుంటుంది. పీసీతో సినిమా చేయాలని బాలీవుడ్ కూడా ఎన్నో ప్రయత్నాలు చేస్తుంది. వాళ్లను సైతం కాదని పీసీ రాజమౌళి సినిమాకు ఒకే చెప్పడం మరో పెద్ద విషయం. ఇండియాస్ మోస్ట్ అవైటెట్ ప్రాజెక్ట్ గా ఈ చిత్రం రూపొందుతుంది.

అటు బన్నీ చిత్రం పై కూడా క్రేజ్ అలాగే ఉంది. ఈ నేపథ్యంలో ఈ రెండు సినిమాలు భారీ విజయం సాధించిన తర్వాత ఇండియాలో హీరోయిన్ల ఇద్దరి క్రేజ్ రెట్టింపు అవుతుంది. అటుపై వాళ్లు కమిట్ అయ్యే కొత్త ప్రాజెక్ట్ లు అంతే ఆసక్తికరంగా ఉంటాయి. ముఖ్యంగా టాలీవుడ్ లో ఇద్దరి మధ్య తగ్గాఫ్ వార్ నడిచే అవకాశం ఉంటుంది. అవకాశాల పరంగా భామలిద్దరు పోటీ పడినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. ఒకసారి పోటీ మొదలైందంటే? దాని పర్యవసానాలు ఎలా ఉంటాయి? అన్నది చెప్పాల్సిన పనిలేదు. నువ్వా? నేనా? అన్న రేంజ్ వార్ తప్పదు.



శ్రియా శరణ్ పీచ్ ఇట్ అప్ యొక్క పాస్టెల్ డ్రీమ్ లుక్‌లో మెరిసింది

## 8 ఏళ్ళ తర్వాత రీ ఎంట్రీ: నాలుగో టెస్టుకు ఇంగ్లాండ్ స్క్వాడ్ ప్రకటన



**పబ్లిక్ వ్యూ డెస్క్:** టీమిండియాతో జరగబోయే నాలుగో టెస్ట్ కోసం ఇంగ్లాండ్ తమ స్క్వాడ్ ను ప్రకటించింది. ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు మంగళవారం (జూలై 15) 14 మంది ఆటగాళ్లతో కూడిన ఇంగ్లాండ్ జట్టును ప్రకటించింది. గాయంతో సిరీస్ కు దూరమైన ఆఫ్ స్పిన్నర్ షోయబ్ బషీర్ స్థానంలో మరో ఆఫ్ స్పిన్నర్ లియామ్ డాసన్‌ను జట్టులోకి చేర్చుకుంది. ఈ ఒక్క మార్పు మినహా కొత్త ఆటగాళ్లెవరూ స్క్వాడ్ లోకి రాలేదు. ఇండియా, ఇంగ్లాండ్ జట్ల మధ్య నాలుగో టెస్టు ఈ నెల 23 నుంచి మాంచెస్టర్‌లో జరుగుతుంది. ప్రస్తుతం 3 టెస్ట్ మ్యాచ్ లు జరగగా ఇంగ్లాండ్ 2-1 ఆధిక్యంలో నిలిచింది.

**8 ఏళ్ళ తర్వాత డాసన్**

డాసన్ 8 ఏళ్ళ తర్వాత ఇంగ్లాండ్ టెస్ట్ స్క్వాడ్ లో స్థానం సంపాదించాడు. బషీర్ లేకపోవడంతో నాలుగో టెస్టుకు డాసన్ కు ఏకైక స్పిన్నర్ గా ప్లేయింగ్ 11 లో చోటు దక్కే అవకాశం ఉంది. చివరిసారిగా జూలై 2017లో ఇంగ్లాండ్ తరఫున డాసన్ టెస్ట్ క్రికెట్ ఆడాడు. 35 ఏళ్ల ఈ ఆఫ్ స్పిన్నర్ కొన్నేళ్లుగా హాంప్‌షైర్ తరపున నిలకడగా ఆడుతున్నాడు. 2023, 2024లో PCA ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యాడు. ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు స్క్వాడ్ నుంచి పేసర్లు సామ్ కుక్, జామీ ఓవర్టన్‌లను విడుదల చేసింది. వీరిద్దరూ కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో ఆడటానికి అనుమతిని ఇచ్చారు.

**బషీర్ కు గాయం:**

ఇంగ్లాండ్ ఆఫ్ స్పిన్నర్ షోయబ్ బషీర్ గాయంతో టెస్ట్ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. టీమిండియాతో జరిగిన మూడో టెస్టులో భాగంగా మూడో రోజు బషీర్ ఎడమ చేతి చిటికెన వేలికి గాయం అయింది. స్కాన్ చేస్తే పగుళ్లు ఉండడంతో సర్జరీ అవసరమని డాక్టర్లు సూచించారు. దీంతో నాలుగు, ఐదు టెస్టులకు ఈ ఇంగ్లాండ్ ప్రధాన స్పిన్న దూరమయ్యాడు. టీమిండియా తొలి ఇన్నింగ్స్ 78వ ఓవర్‌లో బషీర్ వేసిన బంతిని జడేజా బలంగా బాదాడు. బంతిని ఆపే క్రమంలో బషీర్ చేతికి బలంగా తగిలింది. దీంతో బౌలింగ్ చేయలేక ఓవర్ మధ్యలోనే బషీర్ గ్రౌండ్ వదిలి వెళ్ళిపోయాడు. మిగిలిన ఓవర్ రూట్ పూర్తి చేశాడు.

విరిగిన వేలు తోనే బషీర్ నాలుగో రోజు బ్యాటింగ్ కు వచ్చాడు. ఐదో రోజు కూడా జట్టు కోసం గాయంతోనే బౌలింగ్ చేశాడు. ఐదో రోజు తీవ్ర ఉత్కంఠ సమయంలో సిరాజ్ వికెట్ తీసి బషీర్ ఇంగ్లాండ్ కు చివరి వికెట్ అందించాడు. దీంతో ఇంగ్లాండ్ థ్రిల్లింగ్ విక్టరీ కొట్టింది.

**టీమిండియాతో 4వ టెస్ట్ కు ఇంగ్లాండ్ స్క్వాడ్:**

బెన్ స్టోక్స్ (కెప్టెన్), జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, బ్రైడాన్ కార్స్, జాక్ క్రాలే, లియామ్ డాసన్, బెన్ డకెట్, ఓల్లీ పోప్, జో రూట్, జామీ స్మిత్ (వికెట్ కీపర్), జోష్ టంగ్, క్రిస్ వోక్స్.

## ఒక్క హాఫ్ సెంచరీ లేదు.. 516 పరుగులు.. 40 వికెట్లు: ఆసీస్, విండీస్ టెస్టులో 5 మిరాకిల్స్



**పబ్లిక్ వ్యూ డెస్క్:** జమైకాలో కింగ్ స్టన్ వేదికగా సబీనా పార్క్ లో వెస్టిండీస్, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగిన మూడో టెస్ట్ మ్యాచ్ లో బౌలర్లు వికెట్ల వర్షం కురిపించారు. బౌలర్లు విజృంభించి రెండున్నర రోజుల్లోనే 40 వికెట్లు కూల్చారు. ఈ టెస్టులో ఆస్ట్రేలియా బౌలర్లు అత్యద్భుతంగా చెలరేగడంతో వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్ లో కేవలం 27 పరుగులకే ఆలౌట్ అయింది. ఆద్యంతం బౌలర్లు ఆధిపత్యం చూపించిన ఈ మ్యాచ్ లో వెస్టిండీస్ పై ఆస్ట్రేలియా 176 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ చెప్పుకోవాలంటే చాలానే విశేషాలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం..

**పదేళ్ల తర్వాత తొలిసారి:**

ఈ టెస్ట్ మ్యాచ్ లో నాలుగు ఇన్నింగ్స్ ల్లో ఒక్క హాఫ్ సెంచరీ కూడా నమోదు కాలేదు. స్టీవ్ స్మిత్ చేసిన 48 పరుగులు అత్యధికం. 2015 తర్వాత ఇలా జరగడం ఐదు తొలిసారి. నాగ్ పూర్ వేదికగా ఇండియా, సౌతాఫ్రికా జట్ల మధ్య జరిగిన ఈ టెస్టులో ఒక్క హాఫ్ సెంచరీ కూడా ఎవరు కొట్టలేకపోయారు. టీమిండియా ఓపెనర్ మురళీ విజయ్ చేసిన 40 పరుగులు అత్యధికం. ఈ మ్యాచ్ లో భారత్ 124 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

**విండీస్ టెస్ట్ చరిత్రలో అత్యల్ప స్కోర్:**

ఈ టెస్ట్ రెండో ఇన్నింగ్స్ లో వెస్టిండీస్ కేవలం 27 పరుగులే ఆలౌట్ అయింది. స్టార్క్ ఆరు వికెట్లతో చెలరేగడంతో పాటు బోలాండ్ హ్యాట్రిక్ తీయడంతో 205 పరుగుల లక్ష్య ఛేదనలో వెస్టిండీస్ కేవలం 27 పరుగులకే ఆలౌటై తమ టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యల్ప స్కోర్ నమోదు చేసింది. ఓవరాల్ గా టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇది రెండో అత్యల్ప స్కోర్.

**బోలాండ్ హ్యాట్రిక్:**

ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ స్కాట్ బోలాండ్ హ్యాట్రిక్ తో చెలరేగాడు. రెండో ఇన్నింగ్స్ లో ఈ ఆసీస్ పేసర్ ఈ ఘనతను అందుకున్నాడు. దీంతో పింక్ బాల్ టెస్ట్ లో హ్యాట్రిక్ తీసిన తొలి బౌలర్ గా చరిత్ర సృష్టించాడు. జస్టిన్ గ్రీవ్స్, షమర్ జోసెఫ్, జోమెల్ వారికన్‌లను వరుస బంతుల్లో బోలాండ్ ఔట్ చేశాడు. దీంతో 2010 తర్వాత టెస్ట్ ఫార్మాట్ లో హ్యాట్రిక్ తీసిన తొలి ఆసీస్ బౌలర్ గా నిలిచాడు.

**స్టార్క్ వరల్డ్ రికార్డ్:**

ఈ టెస్ట్ రెండో ఇన్నింగ్స్ లో స్టార్క్ తన బౌలింగ్ తో విజృంభించి కేవలం 15 బంతుల్లోనే ఐదు వికెట్లు పడగొట్టి ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. దీంతో టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఫాస్టెస్ట్ 5 వికెట్లు పడగొట్టిన ప్లేయర్ గా చరిత్ర సృష్టించాడు. అంతకముందు టెస్టుల్లో ఈ రికార్డ్ ఎర్నీ టోషాక్ (ఆస్ట్రేలియా), స్టువర్ట్ బ్రాడ్ (ఇంగ్లాండ్) , స్కాట్ బోలాండ్ (ఆస్ట్రేలియా) పేరిట ఉంది. ఈ ముగ్గురు 19 బంతుల్లో 5 వికెట్లను పడగొట్టారు. తాజాగా స్టార్క్ ఈ రికార్డ్ ను అధిగమించి టాప్ కు చేరాడు.

ఓవరాల్ గా 7.3 ఓవర్లలో కేవలం 9 పరుగులే ఇచ్చిన స్టార్క్.. ఆరు వికెట్లు పడగొట్టాడు. స్టార్క్ తన తొలి ఓవర్ లోనే మూడు వికెట్లు పడగొట్టడం విశేషం. దీంతో పాటు ఈ మ్యాచ్ లో స్టార్క్ టెస్ట్ క్రికెట్ లో 400 వికెట్లను పూర్తి చేసుకొని ఈ ఘనత సాధించిన రెండో ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ గా ఓవరాల్ గా నాలుగో ఆసీస్ బౌలర్ గా నిలిచాడు. స్టార్క్ ఆరు వికెట్లతో విజృంభించడంతో విండీస్ జట్టు ఏ దశలోనూ కోలుకోలేకపోయింది.

**ఏడుగురు డకౌట్స్:**

రెండో ఇన్నింగ్స్ లో ఏకంగా ఏడుగురు వెస్టిండీస్ క్రికెటర్లు డకౌట్ కావడం షాకింగ్ కు గురి చేస్తుంది. 148 ఏళ్ళ టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒక ఇన్నింగ్స్ లో ఏడుగురు డకౌట్ కావడం ఇదే తొలిసారి. అంతకముందు అత్యధికంగా ఆరుగురు డకౌటైన రికార్డును విండీస్ చెత్త రికార్డ్ తమ ఖాతాలో వేసుకుంది. జాన్ కాంప్‌బెల్, కెవెలాన్ ఆండర్సన్, బ్రెండన్ కింగ్, రోస్టన్ చేజ్, షెమర్ జోసెఫ్, జోమెల్ వారికన్, జేడెన్ సీల్స్ ఈ మ్యాచ్ లో డకౌటయ్యారు.

ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా 225 పరుగులకు ఆలౌట్ అయింది. స్మిత్ 48 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. షామర్ జోసెఫ్ 4 వికెట్లతో చెలరేగాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన వెస్టిండీస్ 143 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో తొలి ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియాకు 82 పరుగుల ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా 121 పరుగులకే ఆలౌట్ అయింది. 205 పరుగుల లక్ష్య ఛేదనలో వెస్టిండీస్ 27 పరుగులకు ఆలౌట్ అయింది. ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ కే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు లభించాయి.

On behalf of Published and owned by CHIRIKI LOKESWARA RAO , Published at D.NO: 12-132, B.C. COLONY, VILLAGE PARAWADA, POST & MANDAL, ANAKAPALLI DIST, ANDHRA, ANDHRAPRADESH -531021. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, FLAT.NO: 504, BHARAT TOWERS, 5TH LANE, DWARAKA NAGAR, DISTRICT VISAKHAPATNAM, ANDHRAPRADESH-530018. Editor: CHIRIKI LOKESWARA RAO, (Responsible for selection of news under the PRB Act ) PRGI No: APTEL/2023/88653